మీరే చదువరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

PRGI REGD NO: TGTEL/25/A1385

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

www.evarthalu.com

మీరే విలేకరి.. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

ఆదివారం SUNDAY 12-4-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 || సంచిక: 283 Issue: 283

12 ఏప్రిల్ 2026 - ఆదివారం శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం - వసంత ఋతువు చైత్ర మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:06 సూర్యాస్తమయం - సా. 6:28 తిథి దశమి రా. 1:14౦ వరకు తరువాత ఏకాదశి సంస్కృత వారం భాను వాసరః నక్షత్రం శ్రవణ మ. 3:01 వరకు తరువాత ధనిష్ఠ యోగం సాధ్య సా. 6:03 వరకు కరణం వనిజ మ. 12:58 వరకు విష్టి రా. 1:14౦ వరకు వర్జ్యం రా. 7:22 నుండి రా. 9:01 వరకు దుర్ముహూర్తం సా. 4:48 నుండి సా. 5:38 వరకు రాహుకాలం సా. 4:55 నుండి సా. 6:28 వరకు యమగండం మ. 12:17 నుండి మ. 1:49 వరకు గుళికాకాలం మ. 3:22 నుండి సా. 4:55 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:30 నుండి తె. 5:18 వరకు అమృత ఘడియలు తె. 5:17 నుండి ఉ. 6:56 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:52 నుండి మ. 12:41 వరకు గమనిక: "౦" అనగా మరుసటి రోజున

Published from Jagitial
Circulated to Telangana



## ఆర్టెమిస్-2 సక్సెస్

### భూమికి చేరిన వ్యోమగాములు

చంద్రుడిని చుట్టేసిన ఆర్టెమిస్-2 తిరిగి విజయవంతంగా భూమికి చేరుకుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5.38 గంటలకు క్యాప్సూల్ ద్వారా వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకున్నారు.

న్యూయార్క్: ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది వివిధ మాధ్యమాల ద్వారా వీక్షించారు. కాలిఫోర్నియా సమీపంలోని పసిఫిక్ మహాసముద్రం శాన్‌డియాగో తీరంలో వ్యోమగాముల ఓరియన్ క్యాప్సూల్ తరువాయి 2 వ పేజీలో...



## అరగంట ముందూ స్టేషన్ మార్పు


### భారతీయ రైల్వే శాఖ కొత్త రూల్

న్యూఢిల్లీ: ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇండియన్ రైల్వే ఒక కీలక మార్పు ప్రవేశపెట్టింది. చివరి నిమిషంలో ప్రయాణానికి సంబంధించిన బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవాలనుకునే వారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొత్త రూల్ ప్రకారం.. ప్రయాణికులు -2 వ పేజీలో...



## ప్రభుత్వ ఉద్యోగులకు 'సోషల్' రూల్స్

పాట్నా: ప్రభుత్వ ఉద్యోగుల సోషల్ మీడియా వినియోగంపై బీహార్ ప్రభుత్వం కొన్ని నిబంధనలు విధించింది. దీనిపై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో అమల్లోకి వచ్చాయి. డిజిటల్ సంస్థాగత క్రమశిక్షణను కాపాడుకునేందుకే వీటిని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తరువాయి 2 వ పేజీలో...




తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశ ముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది.

# వర్షాల్లేవ్..!

## ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం

### బలమైన ఎల్-నినో ఎఫెక్ట్ వల్లే ఈ పరిస్థితి

### కాకపోతే వర్షాభావ పరిస్థితులు తక్కువే

### తెలంగాణ వెదర్‌మ్యాన్ నివేదికలో వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ తరువాయి 2 వ పేజీలో...



## సూర్యుడికి కోపమొచ్చింది!

### తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత

### రికార్డు స్థాయి చేరనున్న ఉష్ణోగ్రతలు

### వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ


హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఏప్రిల్ నెల ప్రారంభంలోనే భానుడు సుర్రుమనిపిస్తున్నాడు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి పొయ్యిమీద కాలుతున్న పెనంలాగా మారింది. ఒకపక్క అకాల వర్షాలు కురుస్తున్నప్పటికీ.. భానుడు ప్రతాపం ఏమాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఆదివారం నుంచి ఎండ తీవ్రత మరింత తీవ్రంగా ఉంటుందని, రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జూమ్ ఎర్త్ లైవ్ శాటిలైట్ డేటా ప్రకారం.. ఆదివారం నుంచి తెలంగాణలో తరువాయి 2 వ పేజీలో...

# మజాకా.. మడేతేస్తాం!

## హద్దు దాటితే 30 నిమిషాల్లో పేల్చేస్తాం

### అమెరికా నౌకలకు ఇరాన్ వార్నింగ్.. దెబ్బకు వెనక్కి తగ్గిన యూఎస్ షిప్స్

### పాక్‌లో 5 గంటలు ఆలస్యంగా చర్చలు.. అమెరికా ముందు ఇరాన్ షరతులు



పాక్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికా-ఇరాన్ దేశాల మధ్య ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. అమెరికా ముందు మరోసారి కొత్త షరతులు ముందు పెట్టింది ఇరాన్. ముఖ్యంగా నాలుగు షరతులపై రాజీ లేదని ఇరాన్ ప్రతినిధి బృందం స్పష్టం చేసింది. కాల్పుల విరమణతో పాటు ఈ షరతులు కూడా ముఖ్యమే అని వెల్లడించింది. ఇక అమెరికా, ఇరాన్ ప్రతినిధి బృందాలకు విందు ఏర్పాటు చేశారు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్. చర్చలు సానుకూలంగా జరుగుతున్నాయని తెలిపారు.




హర్మూజ్ దాటిన భారత నౌక 'జగ్ విక్రమ్'

ఇస్లామాబాద్: హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమత్వాన్ని అంగీకరించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఫ్రీజ్ చేసిన ఆస్తులను విడుదల చేయాలని కోరింది. ఓవైపు చర్చలు జరుగుతున్న సమయంలో హర్మూజ్ జలసంధి దగ్గర అమెరికా నౌకలు రావడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ అభ్యంతరం తరువాత అమెరికా నౌకలు వెళ్లిపోయాయి. ఖతార్‌తో సహా వివిధ దేశాల్లో 11 లక్షల కోట్ల ఇరాన్ నిధులను ఫ్రీజ్ చేశారు. అయితే తమ డిమాండ్లపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. తమ ఖాతాలను డీఫ్రీజ్ చేయాలన్నది ప్రధాన డిమాండ్ అని ఇరాన్ ప్రతినిధి బృందం చెబుతోంది. లెబనాన్‌తో సహా పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు చేయాలని ఇరాన్ డిమాండ్ చేసింది. యుద్ధ నష్టపరిహారం చెల్లించాలని కోరింది. అయితే ఇరాన్ డిమాండ్లకు అంగీకరించే ప్రసక్తే లేదని వైట్‌హౌస్ తేల్చిచెప్పింది. మా దగ్గర అందరికంటే ఎక్కువ ముడిచమురు, గ్యాస్ ఉందని, అన్ని దేశాల నుంచి నౌకలు తమ వైపు వస్తున్నాయని అమెరికా అధ్యక్షులు తరువాయి 2 వ పేజీలో...




| | |
|---|---|
| బంగారం (గ్రాము- 24 క్యారెట్స్): | రూ.15,284 |
| వెండి (గ్రాము): | రూ.265 |
| ప్లాటినం (గ్రాము): | రూ.6,148 |

# ఇక కేసీఆర్ ఎలక్షన్స్

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా మాదే విజయం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాంగ్రెస్ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉంది. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.



ఇబ్రహీంపట్నం-రంగారెడ్డి, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. తర్వాత వచ్చే ఎన్నికలు కేసీఆర్ తిరిగి అధికారంలోకి తెచ్చే ఎన్నికలేనని అన్నారు. 'ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ తరువాయి 2 వ పేజీలో...



# కవిత 'బ్లూ' పాలిటిక్స్


### కలర్ థియరీ చెప్పిన జాగృతి అధ్యక్షురాలు

### పార్టీ జెండా రంగు అంటూ సంకేతాలు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేయనున్న పార్టీకి సంబంధించి కీలక విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కవిత ఏర్పాటు చేయనున్న రాజకీయ పార్టీ జెండా, ఎజెండాలో నీలిరంగులో ఉండబోతున్నది. ఈ విషయాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ దార్శనికతకు, మాట ఇస్తే తుది వరకు కట్టుబడి ఉండే నమ్మకత్వానికి నీలం రంగు చిహ్నం అని పేర్కొన్నారు. కలర్ థియరీ అనే హాష్ ట్యాగ్‌ను తన పోస్ట్‌కు జత చేశారు.

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ఈనెల 25న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వేషన్ వేదికగా కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నామని శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా కవిత నిజామాబాద్‌లో ప్రకటించారు. రాజకీయ పార్టీ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ, ఏర్పాట్లలో వేగం పెంచారు. వివిధ వర్గాల ప్రముఖులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ -2 వ పేజీలో...

## విశ్వవాణి



మన నియంత్రణలో లేని అంశాలపై అతిగా ఆలోచిస్తే చాలా ప్రమాదం అని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. వాటివల్ల మన మెదడే మనల్ని చంపేస్తుందని పేర్కొంటున్నారు. భావోద్వేగాల స్వీయ నియంత్రణతోనే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని వెల్లడించారు.



# 15000 కోట్ల భూమి సేఫ్

## హైడ్రా భారీ ఆపరేషన్.. అమీన్‌పూర్‌లో భూ కబ్జాపై కొరడా

సంగారెడ్డి, ఏప్రిల్ 11 (ఈవార్తలు): సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్ చేపట్టింది. శనివారం నాడు హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా ఆపరేషన్‌లో సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నాయి. దీని మార్కెట్ విలువ రూ.15,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఈ భూమికి రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా, -2 వ పేజీలో...

# లక్ష మందితో జగిత్యాల సభ

### 20న జీవన్ రెడ్డి చేరిక

### మోతే రోడ్డులో ఏర్పాట్లు



జగిత్యాల, ఏప్రిల్ 11 (ఈవార్తలు): జగిత్యాల జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహణకు బీఆర్ఎస్ సిద్ధమైంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 20న సాయంత్రం 5 గంటలకు జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతుండగా, ఆ పార్టీ నేతలు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని మోతే రోడ్డులో ఈ సభ జరగనుంది. ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. సభ ఏర్పాట్లలో భాగంగా శనివారం జీవన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలతో కలిసి వివిధ ప్రదేశాలను పరిశీలించారు. జిల్లా తరువాయి 2 వ పేజీలో...




# నేడే ఇంటర్ ఫలితాలు

### వాట్సాప్‌లోనూ రిజల్ట్స్

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను విడుదల చేసేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. ఆదివారం తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం రిజల్ట్స్‌ను విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఇంటర్ ఫలితాలు ఎక్కడ చూసుకోవచ్చు అనేది కూడా ఇంటర్ బోర్డు -2 వ పేజీలో...

# రాశి ఫలాలు

12.4.2026

మేషం: సంతానం విద్యా విషయాలలో శుభవార్తలు అందుతాయి. సోదరులతో సఖ్యతగా వ్యవహరిస్తారు. సమాజంలో పలుకుబడి పెరుగుతుంది. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దైవ అనుగ్రహంతో వ్యాపారాలు లాభాల బాట పడతాయి. ఉద్యోగాలలో ఆశించిన పురోగతి సాధిస్తారు.

వృషభం: వాహన ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. చేపట్టిన పనులలో అధిక శ్రమతో అల్ప ఫలితాన్ని పొందుతారు. చిన్ననాటి మిత్రులతో మాట పట్టింపులు కలుగుతాయి. దాయాదులతో ఆస్తి వివాదాలు కలుగుతాయి. వృత్తి వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి. ఉద్యోగ ప్రయత్నములు అంతగా అనుకూలించవు.

మిథునం: ముఖ్యమైన వ్యవహారాల్లో తొందరపాటు నిర్ణయాలు చేయడం మంచిది కాదు. ఇంటాబయట ఊహించని చికాకులు పెరుగుతాయి. దూర ప్రయాణ సూచనలు ఉన్నవి. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలి. వృత్తి వ్యాపారాలు మందకోడిగా సాగుతాయి. ఉద్యోగాలలో అధికారులతో సమస్యలు తప్పవు.

కర్కాటకం: ప్రయాణాలలో కొత్త వ్యక్తుల పరిచయాలు భవిష్యత్తుకు ఉపయోగపడతాయి. బంధు మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తినిస్తాయి. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలించి నూతన అవకాశాలు లభిస్తాయి.

సింహం: సంతానానికి నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. విలువైన గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. చిన్ననాటి మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. మంచి మాట తీరుతో ఇంటాబయట అందరినీ ఆకట్టుకుంటారు. సమాజంలో పెద్దల నుండి ప్రశంసలు పొందుతారు. వృత్తి వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

కన్య: దూరప్రయాణాలు ఆకస్మికంగా వాయిదా వేస్తారు. కుటుంబ వాతావరణం గందరగోళంగా ఉంటుంది. ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి. దీర్ఘకాలిక ఋణ ఒత్తిడి అధికమవుతుంది. పుణ్యక్షేత్రాలను దర్శించుకుంటారు. వ్యాపారాలు మందగిస్తాయి. ఉద్యోగాలలో అదనపు పనిభారం ఉ ఒటుంది.

తుల: బంధుమిత్రులతో ఊహించిన మాటపట్టింపులు కలుగుతాయి. ఆర్థిక ఇబ్బందులు వలన నూతన ఋణప్రయత్నాలు చేస్తారు. చేపట్టిన పనులలో వ్యయ ప్రయాసలు తప్పవు. ప్రయాణాలు వాయిదా వేయటం మంచిది. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలు, ఉద్యోగాలు అంతంత మాత్రంగా సాగుతాయి.

వృశ్చికం: నిరుద్యోగులకు నూతన ఉద్యోగ యోగం ఉన్నది. ప్రణాళికలతో అనుకున్న పనులను పూర్తిచేస్తారు. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. ఒక వ్యవహారంలో దూరప్రాంత బంధుమిత్రుల నుంచి కీలక సమాచారం సేకరిస్తారు. వ్యాపారాలలో ఉత్సాహంతో ముందుకు సాగుతారు. వృత్తి ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుతాయి.

ధనస్సు: వృధా ప్రయాణాలు చేయవలసి వస్తుంది. బంధువులతో తొందరపడి మాట్లాడటం మంచిది కాదు. కొన్ని వ్యవహారాలలో ముందుకు సాగక నిరాశ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. దైవదర్శనాలు చేసుకుంటారు. ఉద్యోగాలలో అధికారులతో చర్చలు అంతగా అనుకూలించవు.

మకరం: ఆర్థికంగా అనుకూల వాతావరణం ఉంటుంది. సంతానం పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యుల నుండి శుభవార్తలు అందుతాయి. ముఖ్యమైన పనులు అప్రయత్నంగా పూర్తి చేస్తారు. వ్యాపారాలలో అంచనాలు అందుకుంటారు. ఉ ద్యోగులకు అనుకూలమైన కాలం.

కుంభం: ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయడం మంచిది కాదు. ముఖ్యమైన పనులు వాయిదా వేయుట మంచిది. దూర ప్రయాణ సూచనలు ఉన్నవి. ఇంటాబయట చికాకులు పెరుగుతాయి. సోదరులతో స్థిరాస్తి వివాదాలు కలుగుతాయి. వృత్తి ఉద్యోగాలు సామాన్యంగా సాగుతాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు మందగిస్తాయి.

మీనం: ఆర్థిక వ్యవహారాలు గతం కంటే మెరుగ్గా ఉంటాయి. సన్నిహితుల నుంచి అవసరానికి ధనసహాయం అందుతుంది. దీర్ఘకాలిక ఋణాలు తీర్చగలుగుతారు. ఆప్తుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. వ్యాపారాలకు నూతన పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగమున అధికారుల అనుగ్రహంతో హోదాలు పెరుగుతాయి.

# హర్మూజ్ దాటిన భారత నౌక 'జగ్ విక్రమ్'




టెహ్రాన్: అమెరికా- ఇరాన్ మధ్య యుద్ధ విరమణ ఒప్పందం వేళ హర్మూజ్ జలసంధిని భారత ఎల్పీజీ ట్యాంకర్ దాటింది. జగ్ విక్రమ్ అనే 20 వేల టన్నుల ఎల్పీజీ కలిగి ఉన్న నౌక.. వారం రోజుల పాటు హర్మూజ్ జలసంధి వద్ద జలాల్లో వేచి ఉండి.. ఎట్టకేలకు బయటికి వచ్చింది. దీంతో త్వరలోనే భారత్‌కు ఆ జగ్ విక్రమ్ ఎల్పీజీ ట్యాంకర్ బయటికి రానుంది. దీంతో అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత హర్మూజ్ జలసంధిని దాటిన భారత తొలి ఎల్పీజీ ట్యాంకర్‌గా ఈ జగ్ విక్రమ్ మారింది. శు క్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ జగ్ విక్రమ్.. హర్మూజ్ జలసంధిని దాటి శనివారం మధ్యాహ్నం వరకు గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో జలాల్లోకి ప్రవేశించింది. షిప్పింగ్ డేటా రిపోర్టుల ప్రకారం.. జగ్ విగ్రమ్ ఎల్పీజీ ట్యాంకర్ హర్మూజ్ జలసంధిని దాటేందుకు అనుమతి కోసం రోజులకుపైగా గల్ఫ్ జలాల్లోనే ఎదురుచూసినట్లు తెలుస్తోంది. ఈ జగ్ విక్రమ్ ఎల్పీజీ ట్యాంకర్ ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీకి చెందిందిగా తెలుస్తోంది. మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు పర్షియన్ గల్ఫ్ జలాల్లోనే ఉ న్నాయని, త్వరలో ఆ నౌకలు కూడా అదే మార్గం నుంచి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని పలు రిపోర్టులు చెబుతున్నాయి. ఆ 15 షిప్‌లలో ఒకటి ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్ కాగా.. మరో 4 ముడి చమురు ట్యాంకర్‌లు.. ఒక ఎల్‌ఎన్‌జీ ట్యాం కర్.. ఒక రసాయన ఉ త్పత్తుల ట్యాంకర్.. 3 కంటైనర్ నౌకలు.. 2 బల్క్ క్యారియర్‌లు.. మరో 3 ఇతర నౌకలు ఉన్నట్లు తెలుస్తోంది.

## కవిత 'బ్లూ' పాలిటిక్స్

మొదటి పేజీ తరువాయి

తన రాజకీయ పార్టీ జెండా, ఎజెండా రూపకల్పనలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే శనివారం 'ఎక్స్' వేదికగా తమ పార్టీ జెండా, ఎజెండాలో నీలి రంగు ఉండబోతున్నట్లు సంకేతాలు ఇచ్చారు. తెలంగాణ జాగృతి సంస్థలోని ఆకుపచ్చ రంగు పచ్చదనానికి, వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి నిదర్శనం అయితే.. నీలిరంగు బడుగు బలహీన వర్గాల వికాసం, సమున్నతికి సూచిక అని తెలుస్తోంది. సామాజిక తెలంగాణ-సర్వోదయ వికాసం ఎజెండాగా, తెలంగాణ ఫస్ట్ సిద్ధాంతంగా తమ పార్టీ ఉంటుందని ఇప్పటికే కవిత పలు సందర్భాల్లో వెల్లడించారు. పార్టీ ఏర్పాటు వేదికపై తమ పార్టీ విధివిధానాలు, సిద్ధాంతాలను పూర్తి స్థాయిలో ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## నేడే ఇంటర్ ఫలితాలు

మొదటి పేజీ తరువాయి

వెల్లడించింది. ఈసారి వాట్సాప్ ద్వారా కూడా ఇంటర్ ఫలితాలను తెలుసుకోవచ్చని, దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు కూడా తెలిపింది. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండియర్ స్టూడెంట్స్.. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ అయిన https://tgbie.cgg.gov.in/ ను సందర్శించవచ్చని తెలిపింది. విద్యార్థులు వారి హాల్ టికెట్ నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే ఫలితాలను పొందవచ్చని వెల్లడించింది. ఇక ఇంటర్ రిజల్ట్స్ కోసం ఈసారి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. విద్యార్థులు తమ ఇంటర్ రిజల్ట్స్‌ను నేరుగా తమ వాట్సాప్ ద్వారా పొందవచ్చని బోర్డు అధికారులు తెలిపారు. ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్ కోసం మీ-సేవా సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సాప్‌లోనే తెలుసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 ఫోన్ నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్' అని మెసేజ్ చేసి 'దీ×జు జుఇఝుఎ =వంబశ్రీ' అని టైప్ చేయడం ద్వారా ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ను చెక్ చేసుకోవచ్చని వెల్లడించింది.

## ఆర్టెమిస్-2 సక్సెస్

మొదటి పేజీ తరువాయి

ల్యాండ్ అయింది. దీంతో పది రోజుల యాత్ర విజయవంతంగా పూర్తయింది. అయితే.. క్యాప్సూల్ భూమి వాతావరణంలోకి గంటకు 24,000 మైళ్ల వేగంతో ప్రవేశించినప్పుడు విపరీతమైన వేడిని, దాని హీట్ షీల్డ్ సమర్థవంతంగా తట్టుకుంది. మేం నలుగురం సేఫ్ అని ఆర్టెమిస్-2 కమాండర్ వైజ్‌మ్యాన్ ప్రకటించడంతో నాసా మిషన్ కంట్రోల్ సెంటర్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. వ్యోమగాములకు వైద్య పరీక్షలు నిర్వహించాక.. హ్యూస్టన్‌కు తరలించనున్నారు. అక్కడ కొన్నిరోజులు వాళ్లను పరిశీలనలో ఉంచుతారు. భూమి నుంచి అత్యంత దూరం ప్రయాణించిన మానవసహిత అంతరిక్ష యాత్రగా ఆర్టెమిస్-2 రికార్డు సృష్టించింది. అంతేకాదు.. 21వ శతాబ్దంలో (అపోలో17 మిషన్.. 1972 తర్వాత) చంద్రుడిపైకి జరిపిన తొలి మానవ సహిత యాత్ర ఇదే.

## సూర్యుడికి కోపమొచ్చింది!

మొదటి పేజీ తరువాయి

భయంకరమైన ఎండలు ఉంటాయి. ఆకాశంలో పలుచని మేఘాలు ఉ న్నా.. వాటివల్ల ఎలాంటి చల్లదనమూ ఉండదు. ఉదయం నుంచే భగ్గుమనే వేడి ఉంటుంది. ఉష్ణోగ్రతలు 40 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు చేరుకుంటాయి. ఉక్కపోత ఉండకపోయినా భరించలేని వేడి తీవ్రత ఉ ంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రజలు మధ్యాహ్నం వేళల్లో ఇళ్లలోనే ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని.. తప్పనిసరిగా బయటకు రావాల్సి వస్తే వడదెబ్బ బారిన పడకుండా ఉ ండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ అయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో 40డిగ్రీలకు పైగా పగటిపూట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 12 నుంచి ఎండ తీవ్రత మరింత పెరగనున్నట్లు వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో 44 డిగ్రీల వరకు పగటిపూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని హెచ్చరిస్తున్నారు. మరోవైపు.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోనూ 40-41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఏప్రిల్ 22వ తేదీ వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గత వారం రోజులుగా ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది.

## వర్షాల్లేవ్..!

మొదటి పేజీ తరువాయి

హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం తక్కువగా ఉండొచ్చని అంచనా వేసింది. జూన్- సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉ ందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

## ఇక కేసీఆర్ ఎలక్షన్స్

మొదటి పేజీ తరువాయి

మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుంటున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదు' అని విమర్శించారు.



# మజాకా.. మడేతేస్తాం!

మొదటి పేజీ తరువాయి

డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ విఫలదేశమని మండిపడ్డారు. తొలుత ఇరాన్ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ . తరువాత అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం లోని ప్రతినిధి బృందంతో పాక్ ప్రధాని సమావేశమయ్యారు. ఇరాన్ ప్రతిపాదనలను అమెరికా ప్రతినిధి బృందానికి అందజేశారు. తరువాత త్రైపాక్షిక చర్చలు జరిగాయి. అమెరికా ప్రతినిధి బృందానికి ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వం వహించగా, ఇరాన్ ప్రతినిధి బృందానికి ఆ దేశ మొహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వం వహిస్తోంది. 15 పాయింట్ల అజెండాతో అమెరికా ముందుకు రాగా, అంతకు మించిన పాయింట్లతో ఇరాన్ చర్చలకు రెడీ అయ్యింది.

### హర్మూజ్‌ను క్లియర్ చేస్తున్నాం: ట్రంప్

కాగా, ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా అమెరికాకు చెందిన రెండు యుద్ధనౌకలు హర్మూజ్ జలసంధిలోకి ప్రవేశించాయి. ఈ కీలకమైన జలమార్గాన్ని క్లియర్ చేసే ప్రక్రియను ప్రారంభించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైన ఈ ఘర్షణ నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా నేవీకి చెందిన గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జలసంధిని దాటినట్టు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. అయితే, ఈ ఆపరేషన్ కోసం టెహ్రాన్ అధికారులతో ఎలాంటి సమన్వయం చేసుకోలేదని యాక్సియోస్ అనే మరో మీడియా సంస్థ తెలిపింది. ఈ అంశంపై తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ స్పందించారు. "మేము ఇప్పుడు హర్మూజ్ జలసంధిని క్లియర్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తున్నాం" అని ఆయన తెలిపారు. చైనా, జపాన్, ఫ్రాన్స్ వంటి దేశాలకు ఇది మేలు చేస్తుందని, ఆ దేశాలకు ఈ పని చేసే ధైర్యం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఘర్షణలో ఇరాన్ భారీగా నష్టపోతోందని ట్రంప్ అన్నారు. అయితే, ఇరాన్ సముద్రంలో అమర్చిన మైన్‌ల వల్ల ఇప్పటికీ ప్రమాదం పొంచి ఉందని అంగీకరించారు. అయితే, ఇరాన్ వార్నింగ్‌తో అమెరికా నౌకలు వెనక్కి తగ్గాయి.

## ప్రభుత్వ ఉద్యోగులకు 'సోషల్' రూల్స్

మొదటి పేజీ తరువాయి

పేర్కొంది. వినియోగంపై నిషేధం విధించే ఉద్దేశం లేదని, డిజిటల్ వేదిక(ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్)ల్లో హుందాగా వ్యవహరించేలా చూడడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. 'ప్రభుత్వ పథకాలు, విధానాలు, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా సర్వీసులో ఉన్న ఉ ద్యోగులు వ్యక్తిగత అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసేందుకు అనుమతి లేదు. వ్యక్తిగత సోషల్ మీడియా ఖాతాలకు సంస్థ అధికారిక మొబైల్ నంబర్లను, ఈమెయిల్ ఐడీలను ఉపయోగించకూడదు. నకిలీ ఖాతాలతో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం నిషేధం. ఆఫీస్ ప్రాంగణంలో ఉ న్నప్పుడు సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు షేర్ చేయడానికి అనుమతి లేదు. రీల్స్, లైవ్ స్ట్రీమ్ వంటివి పూర్తిగా నిషిద్ధం. ఇలాంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిపక్ష పార్టీలకు, మీడియా సంస్థలకు, సోషల్ మీడియాలో ప్రముఖ ఇన్‌ఫ్లుయెన్సర్లకు మద్దతుగా నిలవడం, కుల, మత విభేదాలను రెచ్చగొట్టేలా, సున్నితమైన అంశాలపై పోస్టులు పెట్టడాన్ని పూర్తిగా నిషేధించారు. అన్ని ప్రభుత్వ విభాగాల్లో సర్వీసులో ఉన్న ఉ ద్యోగుల్లో సీనియర్ల నుంచి జూనియర్ల వరకు ఈ షరతులు వర్తిస్తాయి' అని ఆదేశాలు జారీ చేసింది. వీటితో పాటు కాంపిటీటివ్ పరీక్షలకు సంబంధించి బీహార్ ప్రభుత్వం మరో సవరణ కూడా చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు పోటీ పరీక్షలు రాయాలంటే ఇంతకు ముందు అయిదు సార్లు అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు వారి సర్వీసు మొత్తంలో దాన్ని ఒకేసారికి కుదించింది. అదికూడా నిరభ్యంతర సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేసింది.

## అరగంట ముందూ స్టేషన్ మార్పు

మొదటి పేజీ తరువాయి


తమ బోర్డింగ్ స్టేషన్‌ను, రైలు బయలుదేరే సమయానికి 30 నిమిషాల ముందు వరకు మార్చుకోవచ్చు. గతంలో బోర్డింగ్ స్టేషన్‌ను మార్చుకోవాలంటే.. ముందుగానే ప్లాన్ చేసుకోవాల్సి వచ్చేది. దీనివల్ల చాలామందికి ఇబ్బందులు కలిగేవి. బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవడంలో ఐఆర్‌సీటీసీ కొంత స్వేచ్ఛ కల్పించింది. ముఖ్యంగా ట్రాఫిక్, ఆలస్యం వంటి కారణాల వల్ల ఎంపిక చేసుకున్న స్టేషన్‌కు సమయానికి చేరుకోలేని పరిస్థితుల్లో ఈ సదుపాయం సహాయపడుతుంది. ఈ సదుపాయం ప్రధానంగా ఐఆర్‌సీటీసీ ద్వారా బుక్ చేసిన టికెట్లకు వర్తిస్తుంది. ఒకసారి స్టేషన్ మార్చిన తర్వాత, తప్పనిసరిగా కొత్తగా ఎంచుకున్న స్టేషన్ నుంచే రైలులో ఎక్కాలి. ఈ సౌకర్యాన్ని ఉ పయోగించేటప్పుడు.. కొత్తగా ఎంపిక చేసిన స్టేషన్ నుంచి కూడా రైలును మిస్ అయితే, టికెట్ రద్దు అయ్యే అవకాశం ఉంటుంది.

## లక్ష మందితో జగిత్యాల సభ

మొదటి పేజీ తరువాయి

కేంద్రంలోని ఎస్కేఎన్‌ఆర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్, ఇతర కాలేజీ ప్రాంగణాలను నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, లోక్ బాపు రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. రెండేళ్లలోనే రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటినీ కూడా నెరవేర్చలేదన్నారు. జగిత్యాల సభతో ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని తెలిపారు. జీవన్ రెడ్డి చేరికతో ఉత్తర తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతే రోడ్డులో జరిగే కేసీఆర్ సభకు భారీగా జనసమీకరణ జరుగుతుందని తెలిపారు. సుమారు లక్షమంది హాజరు కావాలని లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# 15000 కోట్ల భూమి సేఫ్



మొదటి పేజీ తరువాయి

భూకబ్జాదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎం.ఏ. ముఖీం నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు. ఇందులో 40 ఎకరాల్లో నిర్మించిన విలాసవంతమైన గెస్ట్ హౌస్, ఫామ్‌హౌస్‌తో పాటు, అతని సోదరుడు ఎం.ఏ. అజీం 2.20 ఎకరాల్లో కట్టిన 6 అంతస్తుల అపార్ట్‌మెంట్‌ను కూడా కూల్చివేశారు. స్విమ్మింగ్ పూల్, పశువుల పాకలు, గుర్రాల కోసం నిర్మించిన షెడ్లను సైతం తొలగించారు. అయితే, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు మైకుల ద్వారా ప్రకటించడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ చర్యతో, ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న పాత లేఅవుట్ల యజమానులు ఆనందం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అమీన్‌పూర్ మండలం ఈలాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 నుంచి 220 వరకు ఉన్న 1,263 ఎకరాల భూమి నిజాం పాలకులకు చెందినదిగా రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ తర్వాత ఇది ప్రభుత్వ భూమిగా మారింది. ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని 1998లోనే హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అనంతరం 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఈ భూమి ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది. అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ముఖీం 2006లో ఇక్కడ భారీ నిర్మాణాలు చేపట్టారు. అంతేకాకుండా, స్థానిక ప్రజాప్రతినిధులతో సంబంధాలు కొనసాగిస్తూ ఈ భూమిలో ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపుతూ వందల కోట్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చట్టాలను, అధికారులను లెక్కచేయకుండా సాగిస్తున్న ముఖీం అక్రమాలకు తాజా ఆపరేషన్‌తో ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మొత్తం 1,263 ఎకరాల్లో ఇప్పటికే నిర్మాణాలు జరిగిన ప్రాంతాన్ని మినహాయించి, ఖాళీగా ఉన్న 861 ఎకరాల భూమిని పూర్తిగా తన అధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

# సింగర్ మంగ్లీపై కేసు

## బద్నాం చేస్తున్నారు: మంగ్లీ.. న్యాయవాది సుబ్బారావుపై ఫిర్యాదు



హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): మైక్రో ఫైనాన్స్ పేరుతో పది కోట్ల రూపాయల మేర మోసం చేయడంతోపాటు న్యాయవాదిని బెదిరించారనే ఆరోపణల నేపథ్యంలో సింగర్ మంగ్లీపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసుపై సింగర్ మంగ్లీ స్పందించారు. న్యాయవాది సుబ్బారావు చేసిన ఆరోపణలు అర్థరహితం అని అన్నారు. కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఉద్దేశపూర్వకంగా ఈ అసత్య ప్రచారానికి తెరలేపారని మంగ్లీ ఆరోపించారు.న్యాయవాది సుబ్బారావు తనను ఇబ్బంది పెట్టారని...అతడు తనపై ఫిర్యాదు చేయడానికి ముందే తానే నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నోట్ల కట్టల దృశ్యాలతో తనకు ఎలాంటి సంబంధం లేదని...అసలు ఆ డబ్బు తనది కాదని..ఆ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదు అని సింగర్ మంగ్లీ వివరణ ఇచ్చారు. ఒక మహిళగా, కళాకారిణిగా సమాజంలో తనకున్న గుర్తింపును హననం చేసేలా జరుగుతున్న ఈ కుట్రపై చట్టపరంగా పోరాడతానని సింగర్ మంగ్లీ హెచ్చరించారు. తన వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని సింగర్ మంగ్లీ విజ్ఞప్తి చేశారు. న్యాయవాది సుబ్బారావు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని సింగర్ మంగ్లీ మండిపడ్డారు. నోట్ల కట్టలు చూపి తనను బద్నాం చేస్తున్నారని... ఆ డబ్బుతో తనకేం సంబంధంలేదన్నారు సింగర్ మంగ్లీ అన్నారు. రూ.10 కోట్ల మోసం చేశారంటూ తనపై సుబ్బారావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మార్చి 21 న సుబ్బారావు పేరుతో తనను పరిచయం చేసుకున్న వ్యక్తి బెదిరించాడని ఈ మేరకు తాను నార్సింగి పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు మంగ్లీ పేర్కొన్నారు. ఆ సందర్భంలో న్యాయవాది అమర్యాదగా వ్యవహరిస్తూ బెదిరించే ధోరణిలో మాట్లాడారని... తనను కలవాలని ఒత్తిడి చేశాడని... నిరాకరిస్తే అప్రతిష్ట పాలు చేస్తానని బెదిరించినట్లు సింగర్ మంగ్లీ ఫిర్యాదు చేశారు. న్యాయవాది సుబ్బారావుతోపాటు మరో వ్యక్తితో కలిసి అవమానకర వ్యాఖ్యలు చేసినట్లు, తనకు ఎలాంటి సంబంధం లేని కరెన్సీ నోట్లు ఉన్న వీడియో చూపించి బెదిరించారని మంగ్లీ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ కుటుంబం పట్ల సుబ్బారావు తీరుపై కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని....నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సింగర్ మంగ్లీ తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

**రూ.10 కోట్లు వసూలు చేశారని ఆరోపణలు**

సింగర్ మంగ్లీ, ఆమె సోదరుడు శివ, రమావత్ మధు, పాల్ దియా భరత్ చౌహాన్, పాల్ దియా శైలజా చౌహాన్‌లు తమ వద్ద నుంచి రూ.9.5 నుంచి రూ.10 కోట్ల వరకు వసూలు చేస తిరిగి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని హేమాకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిరుమల్, కొంతమంది వ్యక్తులు ఆరోపించారని న్యాయవాది సుబ్బారావు తెలిపారు. బాధితులు తన వద్దకు వచ్చి తమకు న్యాయం చేయాలని కోరారు అని అన్నారు. మైక్రో ఫైనాన్స్‌లో డబ్బులు పెట్టుబడి పెట్టమని తక్కువ డబ్బులకు ఎక్కువ లాభాలు వస్తాయని తమను నమ్మించి భారీగా వసూలు చేశారని వాపోయారని సుబ్బారావు పేర్కొన్నారు. సుమారు 100 నుంచి 150 మందిని మోసం చేసి పారిపోయారని తమ ఫోన్లు కూడా లిఫ్ట్ చేయడం లేదని బాధితులు వాపోయారు అని న్యాయవాది సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై తాను సింగర్ మంగ్లీని సంప్రదించగా ఆమె తనపట్ల జుగుప్సాకరంగా మాట్లాడింది అని ఫిర్యాదులో వాపోయారు.

**మంగ్లీ, ఆమె సోదరుడు శివలను తప్పించాలంటూ ఒత్తిడి**

నా క్లైంట్స్ మరియు బాధితురాలు ఇచ్చిన ఆధారాలతో ప్రెస్మీట్ పెట్టి మీడియాకు ఇవ్వగా సింగర్ మంగ్లీ అలియాస్ సత్యవతి తనకు ఫోన్ చేసి స్వారీ చెప్పిందని చెప్పుకొచ్చారు. ఈ కేసు నుంచి తనను, తన తమ్ముడిని తప్పించాలంటూ బేరసారాలు మట్నదలు పెట్టిందని న్యాయవాది సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను అలాంటిట వాటిని కాదని ఏమైనా ఉంటే కోర్టులో చూసుకుందాం అంటూ తాను చెప్పడంతో ఆ తర్వాత బడాబాబుల దగ్గర నుంచి రాజకీయ నాయకుల దగ్గర నుంచి, బంజారాకు సంబంధించిన కుల పెద్దల నుంచి తనకు ఫోన్ చేయించి ఈ కేసులో నుంచి తనను, తన తమ్ముడిని తొలగించాలంటూ ఒత్తిడి తెచ్చిందని...మీడియాకు ఇచ్చిన వీడియోలను డిలీట్ చేయించాలని ఒత్తిడి తీసుకువచ్చింది అని...అయినా తాను లొంగలేదు అని ఫిర్యాదులో న్యాయవాది సుబ్బారావు పేర్కొన్నారు.మూవీ డైరెక్టర్ వేణు ఊడుగుల మరియు న్యాయవాది అయిన పూజారి నాగేశ్వరరావు ద్వారాఫోన్ చేయించి మాట్లాడుకుని తేల్చుకుందామని తన ఆఫీస్‌కి ఆహ్వానించారని...అక్కడకు వెళ్లగా డైరెక్టర్ వేణు ఊడుగుల, మ్యూజిక్ డైరెకటర్ సురేశ్ బొబ్బిలి, మరో వ్యక్తి తనను సింగర్ మంగ్లీ ఆమె సోదరుడు శివలపై కేసు పెట్టవద్దు అని ఇంటర్వ్యూస్ డిలీట్ చేయించమని ఒత్తిడి తీసుకువచ్చారని అయితే తన క్లైయింట్స్‌కు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. వాళ్ల డబ్బులు తిరిగి ఇచ్చేయండి అని చెప్పగా అందుకు మంగ్లీ ఒప్పుకోలేదు అని చెప్పుకొచ్చారు. ప్రధాన నిందితులను పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవాలని తాను సూచించగా దానికి సింగర్ మంగ్లీ ఒప్పుకోలేదని న్యాయవాది సింగపోగు సుబ్బారావు ఆరోపించారు.

మీరిచ్చే ప్రతి పైసా..
ప్రజాస్వామ్య పరిరక్షణకే!

ఉన్నది ఉన్నట్లు చెప్పే తత్వం..
ఎవరికీ కొమ్ముకాయని పథం..
ప్రజా సమస్యలపై యుద్ధం..
ప్రజా హితమే మా శపథం..
ప్రజాపోరులో మేము సంసిద్ధం..
ఇదే నేటి 'ఈవార్తలు' నైజం!

అక్షరమే అస్త్రంగా, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపించే శస్త్రంగా, వార్తలను నిక్కచ్చిగా అందిస్తూ సాగుతున్న అలుపెరుగని ప్రయాణం మాది. పాలకుల తప్పులను ఎండగడుతూ, వ్యవస్థలను గాడిలో పెట్టే శక్తిమంతమైన శస్త్రం నేటి 'ఈవార్తలు'. ఎవరికీ తలొగ్గని కలం, న్యాయం కోసం గొంతెత్తే గళం.. మన పత్రిక. నిష్పక్షపాత జర్నలిజం మనుగడ సాగించాలంటే అది ప్రజాబలంతోనే సాధ్యం. మీరు అందించే ప్రతి పైసా ఆర్థిక దన్ను మాత్రమే కాదు, అక్రమాలపై మేము ఎక్కుపెట్టే అస్త్రానికి పదును. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటానికి, నిజాలను నిర్భయంగా చాటిచెప్పడానికి మాతో చేయి కలపండి. సత్యాన్వేషణలో భాగస్వాములుకండి.. ప్రజాస్వామ్య పరిరక్షణలో తోడుగా నిలవండి.

- శ్రావణ్ కుమార్ బొమ్మకంటి, ఎడిటర్

సందేహాలకు 94404 55811
నంబర్‌ను సంప్రదించవచ్చు.

# ఇద్దరు యువకుల దుర్మరణం

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): హైదరాబాద్ శివార్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డుపై వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను పాతబస్తీకి చెందిన అబ్దుల్ సోహెద్ (20), షేక్ సాహిల్ (17)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తున్నారు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రమాదంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది.

# జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు

**పునరాలోచించుకోవాలి: మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరాలని తీసుకున్న నిర్ణయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోసిన ఆయన, కేవలం స్థానికంగా ఉన్న చిన్నపాటి విభేదాల కారణంగా పార్టీని వీడటం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. దశాబ్దాల పాటు కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతిపై అలుపెరగని పోరాటం చేసిన జీవన్ రెడ్డి, ఇప్పుడు అదే కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోవడానికి సిద్ధపడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు ఆయన రాజకీయ స్థాయికి తగవని, నవ్వుల పాలు కావద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఇచ్చిందని, కీలక బాధ్యతలు అప్పగించిందని మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అసంతృప్తి కంటే పార్టీ సిద్ధాంతాలే ముఖ్యమని, ఇన్నేళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. పార్టీ వీడినప్పటికీ ఆయనపై తమకు వ్యక్తిగత గౌరవం ఉందని, అయితే ఇప్పటికైనా తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ జీవన్ రెడ్డి తన మనసు మార్చుకుని వెనక్కి తగ్గితే అది ఆయన రాజకీయ భవిష్యత్తుకు, పార్టీకి మేలు చేస్తుందని అన్నారు.

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు.

# రౌడీషీటర్లకు డ్రగ్స్ పరీక్షలు

**189 మందికి పాజిటివ్**

**హైదరాబాద్ పోలీసుల ఆకస్మిక చర్య**



హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు: తెలంగాణ సర్కార్ డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే డ్రగ్స్ వినియోగం, సరఫరాను నియంత్రించేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా పలు సందర్భాల్లో ఆకస్మిక తనిఖీలను సైతం నిర్వహిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ పోలీసులు రౌడీ షీటర్లకు డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. ఇప్పటివరకు పరీక్షించిన 239 మందిలో, సుమారు 189 మంది గంజాయి సేవించినట్లు తేలింది. దీంతో నగరంలో మాదకద్రవ్యాలను సరఫరా చేసే వారిపై చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇక, నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... హైదరాబాద్‌లో రౌడీ షీటర్ల నేర కార్యకలాపాలు పెరిగిపోతున్న నేపథ్యంలో నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇందులో టాస్క్ ఫోర్స్, హెచ్-న్యూ, స్థానిక పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో రౌడీ షీటర్లు, మాదకద్రవ్యాల వినియోగదారులకు ఆకస్మిక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నగర పోలీసుల హెచ్-న్యూ టాస్క్ ఫోర్స్ బృందం స్థానిక పోలీసుల సమన్వయంతో ఏప్రిల్ 9వ తేదీన మాదకద్రవ్యాల నివారణకు సంబంధించి ఒక స్పెషల్ యాంటీ డ్రగ్ డ్రైవ్‌ను నిర్వహించినట్టుగా నగర పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే చట్టపరమైన పర్యవసానాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ డ్రైవ్ చేపట్టినట్టుగా చెప్పారు. ఇందులో భాగంగా రౌడీ షీటర్లు, అల్లరి మూకలు, మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టుగా చెప్పారు. ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి, ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక ఆరోగ్య ఆసుపత్రి పరిధిలో మొత్తం 239 మందికి పరీక్షలు నిర్వహించగా... వారిలో 189 మందికి గంజాయి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్దారణ అయినవారికి మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, రీహాబిలిటేషన్‌పై మానసిక వైద్య నిపుణులు కౌన్సెలింగ్ ఇచ్చినట్టుగా నగర పోలీసులు వెల్లడించారు. డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభిస్తున్నట్టుగా తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ టాస్క్ ఫోర్స్, హెచ్-న్యూ విభాగాల సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించినట్టుగా నగర పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, రీహాబిలిటేషన్ చర్యలను ప్రోత్సహించడంతో పాటు, చట్టాలను కఠినంగా అమలు చేయడంలో తమ నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించామని హైదరాబాద్ నగర పోలీసులు తెలిపారు. ఇదిలాఉంటే, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ఆదేశించారు.


# రైతు రుణమాఫీపై తప్పుడు ప్రచారం వద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన రైతు రుణమాఫీ కేవలం వడ్డీలకే సరిపోయిందని, తమ ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో రైతులకు లబ్ధి చేకూరుస్తోందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన... రుణమాఫీ, రైతు భరోసా అంశాలపై మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 లక్షల మంది రైతులకు, ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేశామని ఆయన వివరించారు. సుమారు 40 బ్యాంకులు అందించిన డేటా ఆధారంగా అర్హులైన ప్రతి రైతుకూ ఈ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నామని తుమ్మల క్లారిటీ ఇచ్చారు. ఆర్థికంగా అనేక సవాళ్లు ఉన్నప్పటికీ రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు నిధుల విడుదల కోసం రైతులు నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని, కానీ తమ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిందని తెలిపారు.

# డీకే అరుణ సవాల్.. వాకిటి సై!



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత పెద్ద చెరువు సుందరీకరణ పనుల చుట్టూ ముదిరిన ప్రోటోకాల్ వివాదం ఇప్పుడు రాజకీయ సవాళు,, ప్రతి సవాళ్లకు వేదికైంది. కేంద్రం అందిస్తున్న అమృత్ 2.0 నిధుల విషయంలో బీజేపీ ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఘాటుగా స్పందించారు. మక్తల్ అభివృద్ధికి కేంద్రం వాటా ఎంత, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందేమిటో చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని డీకే అరుణ విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, పాలమూరు జిల్లాలో డీకే అరుణ రాజకీయ శైలి మరియు రౌడీయిజం గురించి ఎవరిని అడిగినా చెబుతారంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతున్న పనులకు మళ్లీ శంకుస్థాపన చేయాలని చూడటం సరికాదని, అటువంటి ప్రయత్నాలను అడ్డుకోవడంలో తప్పులేదని మంత్రి సమర్థించుకున్నారు. తాను రాజకీయాల్లో ఒకే పార్టీలో ఉంటూ ఎదిగానని, ప్రోటోకాల్ నిబంధనల గురించి తనకు పూర్తి అవగాహన ఉందని స్పష్టం చేశారు. ఒక బీసీ బిడ్డ మంత్రి పదవిలో ఉండి అభివృద్ధి పనులు చేస్తుంటే డీకే అరుణ సహించలేకపోతున్నారని ఆయన మండిపడ్డారు. తాను మహిళలను ఎప్పుడూ గౌరవిస్తానని, డీకే అరుణను వ్యక్తిగతంగా అవమానించే ఉద్దేశం తనకు లేదని, కేవలం రాజకీయ వైఫల్యాలనే ప్రశ్నిస్తున్నానని మంత్రి క్లారిటీ ఇచ్చారు. నిధుల కేటాయింపు మరియు అభివృద్ధిపై ఏ వేదిక మీదనైనా చర్చకు రావాలని ఆయన ప్రతి సవాల్ విసిరారు.





## ఎంపీఎల్ సీజన్ 3లో త్రిశూల్ యూత్ ఘన విజయం

మల్యాల, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ఎంపీఎల్ -3 సీజన్ క్రికెట్ టోర్నమెంట్‌లో త్రిశూల్ యూత్ ఘన విజయం సాధించింది. విజయం అనంతరం యూత్ సభ్యులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. నాయకులు మాట్లాడుతూ యువత ఏకమైతే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు స్పాన్సర్‌గా వహించిన భూక్యా రాజేందర్‌కు, ఇతర స్పాన్సర్లకు అన్ని టీమ్‌లు కృతజ్ఞతలు తెలిపాయి.

## నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో జగిత్యాల యువత సత్తా



**ఒకే పీహెచ్‌సీ నుంచి ముగ్గురికి రాష్ట్ర స్థాయి ర్యాంకులు**

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో జగిత్యాల జిల్లాకు చెందిన అభ్యర్థులు ప్రతిభ చాటారు. ఏప్రిల్ 9న విడుదలైన ఫలితాల్లో నేరేళ్ల గ్రామానికి చెందిన ఎంఎల్హెచ్‌పీలు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం విశేషంగా నిలిచింది. జోన్-2 బీసీ-సీ కేటగిరీలో ఒకే పోస్టును సాధించిన చీలి హరిణి రాష్ట్ర స్థాయిలో 278వ ర్యాంక్ సాధించింది. ఆమె శ్యామ్ బాబు-ఎలిజబెత్ రాణి దంపతుల పెద్ద కుమార్తె. ప్రస్తుతం జైన పీహెచ్‌సీ (నేరేళ్ల)లో విధులు నిర్వహిస్తున్న హరిణి గాంధీ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసింది. అలాగే రంగసాగర్ గ్రామానికి చెందిన బతుల శ్రుతి రాష్ట్ర స్థాయిలో 449వ ర్యాంక్ సాధించి బీసీ-బీ కేటగిరీలో రెండో స్థానం పొందింది. ప్రస్తుతం డోనూరు పీహెచ్‌సీలో సేవలందిస్తోంది. వేణుగుమట్ల గ్రామానికి చెందిన అనగందుల నరేష్ 905వ ర్యాంక్ సాధించి బీసీ-బీ కేటగిరీలో ఆరవ స్థానం దక్కించుకున్నాడు. ప్రస్తుతం బుగ్గరంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఒకే పీహెచ్‌సీ పరిధికి చెందిన ముగ్గురు అభ్యర్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి, డీఎంఈ విభాగంలో నర్సింగ్ ఆఫీసర్ పదవులను పొందడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

## గంజాయి రవాణా చేస్తున్న నిందితుడు అరెస్ట్

**270 గ్రాముల గంజాయి స్వాధీనం**



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయానికి వచ్చిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలు, ఎస్డీపీఓ డి. రఘు చందర్ సూచనల మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. పోలీసుల సమాచారం మేరకు ఏప్రిల్ 10 సాయంత్రం గొల్లపల్లి రోడ్డులోని విద్యానగర్ బైపాస్ వద్ద టౌన్ ఎస్ఐ ఎన్. సధాకర్ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతని వద్ద 270 గ్రాముల ప్రభుత్వ నిషేధిత గంజాయి లభించింది. నిందితుడు గౌస్ ఖాన్ (32), మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్‌కు చెందినవాడిగా గుర్తించారు. పంచుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకుని అతడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఎస్ఐ ఎం. సుప్రియ నిందితుడిని రిమాండ్‌కు పంపించారు. నిందితుడిపై ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. గంజాయి విక్రయం, వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ హెచ్చరించారు.



## మల్యాల రామగిరి ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

మల్యాల, ఏప్రిల్ 11 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా మల్యాల గ్రామ శివారులోని పెగడపల్లి బైపాస్ రోడ్డు ఒడ్డెర కాలనీ సమీపంలో నిర్మించనున్న రామగిరి శ్రీ సీతారామచంద్ర ఆలయ నిర్మాణ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలిగా సర్పంచ్ బొట్ల జయప్రసాద్, అధ్యక్షుడిగా ఎల్లాల జనార్దన్ రెడ్డి, కోశాధికారిగా కాలికంటి స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా పోతరాజు శ్రీనివాస్, నిర్వాహక కార్యదర్శిగా యాగండ్ల చిరంజీవి, ఉపాధ్యక్షులుగా గాజుల రాములు, నీలం రవి, ఉప్పల సంతోష్, గాజుల మల్లేశం, మల్యాల గణేశ్, పొన్నం శ్రీనివాస్, మీడియా ప్రతినిధిగా గాండ్ల వేణు, దూస నాగభూషణం, పొన్నం నరేష్, సంయుక్త కార్యదర్శులుగా జనగాం శ్రీనివాస్, బద్దం రాజేశం, ఒడ్డేపల్లి శశాంక్, కొక్కుల శ్రీనివాస్, బట్టు నరేష్, పొన్నం శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

## జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా దినేశ్ ప్రమాణం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సంగనభట్ల దినేష్ ప్రమాణ స్వీకారం చేశారు. జగిత్యాల పట్టణంలోని సుమంగళి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని దినేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దినేష్ నాయకత్వంలో జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రంథాలయాలు జ్ఞాన నిలయాలుగా మారాలని, విద్యార్థులు, యువతకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆధునిక సాంకేతికతతో డిజిటల్ లైబ్రరీలు, ఈ-రిసోర్సులు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, జువ్వాడ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మపురిలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

ధర్మపురి, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ధర్మపురి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద బీసీ సంఘం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ మరియు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే చేసిన సామాజిక సేవలు, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జాజాల రమేష్ మాట్లాడుతూ ధర్మపురి కేంద్రంలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి విగ్రహ స్థాపనకు చర్యలు తీసుకోవాలని కోరుదామని, అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, బోగ రమేష్, అరికేల సతీష్, పారపెల్లి రాజమల్లయ్య, అవునురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో ఘనంగా పూలే జయంతి వేడుకలు

వెల్గటూర్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ రేగుంట నర్సయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ మాదిగ హాజరై పూలే సేవలను స్మరించారు. ముఖ్య అతిథులుగా మెరుగు నరేష్, బండమీద కవిత గోపి (సర్పంచ్), మూగల సతీష్, ఓరగంటి రాజయ్య, ఎనగందుల నరేష్, ధర్మాజీ గణేష్, వేల్పుల రవి, చిత్త రాజయ్య పాల్గొన్నారు. పూలే సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించాలని వక్తలు పిలుపునిచ్చారు.



# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం

## ప్రజల మధ్యలో ఉంటాం.. మరో మారు అధికారంలోకి వస్తాం

**బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఆఫర్లకు లొంగలేదు**

**అందుకే నేడు క్యాబినెట్‌లో మంత్రినయ్యా**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జీవన్ రెడ్డి పై మంత్రి మరో మారు ఫైర్**



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన సంగనభట్ల దినేష్ పదవి ప్రమాణ స్వీకారం, అభినందన సభ జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తూ గెలిచిన, ఓడిన ప్రజల మధ్యనే ఉంటూ ముందుకు సాగానని అన్నారు. అనేక అవమానాలు ఎదుర్కొంటూ ఎన్నికల్లో ఓటమి చెందిన అధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీ జెండాను నమ్ముకొని ముందుకు సాగినట్లు మంత్రి తెలిపారు. పార్టీలో కమిట్మెంట్ గా పని చేశాను కనుక నేడు క్యాబినెట్ లో పని చేసే అవకాశం దక్కిందని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తనకు అనేక ఆఫర్లు ఇచ్చిందని అయినప్పటికీ ఏలాంటి ఆఫర్లను లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగానని మంత్రి అడ్లూరి అన్నారు. జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని ఎవరు నిరాశ పడవద్దని మంత్రి అన్నారు. రాష్ట్రంలో రేవంత్ పాలన పోవాలి.. మార్పు రావాలి అని జీవన్ రెడ్డి నినాదం ఎత్తుకున్నారని ఎందుకు మార్పు రావాలి అని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం అమలు చేస్తున్నందుకు మార్పు రావాలా.. ? అర్హులకు రేషన్ కార్డు లు అందించినందుకు మార్పు రావాలా..? నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినందుకు మార్పు రావాలా.. ? మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు మార్పు రావాలా ..? అని జీవన్ రెడ్డిని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని రానున్న రోజుల్లో నిత్యం ప్రజల మధ్య ఉంటూ రాష్ట్రంలో మరో మారు అధికారంలోకి వస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2029లో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. కొత్తగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన సంగనభట్ల దినేష్ కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, దుద్దిళ్ల శ్రీను బాబుతో పాటు జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## ఏపీలో 45 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు

కడప, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. శనివారం కడప జిల్లాలో గరిష్టంగా 44.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. ఈ నేపథ్యంలో, ఆదివారం కూడా పలు జిల్లాల్లో తీవ్రమైన ఎండలతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరికలు జారీ చేసింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కడప జిల్లా కొండాపురం మండలం పొట్టిపాడులో అత్యధికంగా 44.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, నెల్లూరు జిల్లా కొమ్మిపాడులో 44.3 డిగ్రీలుగా రికార్డయింది. రాయలసీమ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదివారం పరిస్థితి మరింత తీవ్రంగా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు రాయలసీమలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.



## కరెంట్ షాక్‌తో అత్తపై హత్యాయత్నం

వెల్గటూర్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామంలో అత్తపై కరెంట్ షాక్‌తో హత్యాయత్నం చేసిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన గాగిరెడ్డి మల్లారెడ్డి (48) తన భార్య పద్మతో గత కొన్నేళ్లుగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. భర్త వేధింపులను తట్టుకోలేక పద్మ తన ఇద్దరు పిల్లలతో కలిసి తన తల్లి గడ్డం రాజవ్వ వద్దకు వెళ్లింది. అక్కడికి కూడా వెళ్లిన మల్లారెడ్డి బెదిరింపులకు పాల్పడడంతో, భయపడ్డ రాజవ్వ రెండు నెలల క్రితం గొల్లపల్లి వద్ద బంధువుల ఇంటికి వెళ్లి నివసిస్తోంది. అయితే, తన భార్యను అత్తే అడ్డుకుంటుందని భావించిన మల్లారెడ్డి, ఆమెను హతమార్చాలని పథకం రచించాడు. ఈ క్రమంలో, ఏప్రిల్ 10 రాత్రి రాజవ్వ ఇంటి ముందు ఇనుప రాడ్లకు కరెంట్ వైర్లు అమర్చి, వాటిని విద్యుత్ స్తంభానికి కనెక్ట్ చేశాడు. ఉదయం తలుపు తెరిచిన వెంటనే కరెంట్ షాక్ తగిలేలా ఏర్పాట్లు చేశాడు. ఏప్రిల్ 11 ఉదయం నాలుగు గంటల సమయంలో తలుపు తీసిన రాజవ్వకు కరెంట్ షాక్ తగిలినట్టు అనిపించడంతో అప్రమత్తమై పొరుగువారిని పిలిపించింది. తరువాత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన వెల్గటూర్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం గౌరవ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పి. ఉదయ్ కుమార్ తెలిపారు.

## అమరావతి 'ఘోస్ట్ క్యాపిటల్': గుడివాడ అమర్నాథ్



అమరనావతి, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర అభివృద్ధి అంశాలపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అధికారం ఇచ్చి నాలుగోసారి మోసపోయారని, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణను విస్మరించి, కేవలం అమరావతిపైనే లక్షల కోట్లు కుమ్మరించడం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అమరావతి నగరం ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదని, అది భవిష్యత్తులో జన సంచారం లేని "ఘోస్ట్ క్యాపిటల్" (నిర్జన నగరం)గా మారే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా మలేషియాలోని 'పుత్రజయ' నగరాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. కేవలం భవనాలు కడితే సరిపోదని, ప్రజా జీవనం లేకపోతే ఆ నగరం నిరర్థకమవుతుందని అభిప్రాయపడ్డారు. ఐదు దశాబ్దాల పోరాటం తర్వాత వైసీపీ హయాంలోనే విశాఖ రైల్వే జోన్ సాధ్యమైందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. రైల్వే జోన్ కోసం తాను చేపట్టిన దీక్షపై కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కీలకమైన కేకే రైల్వే లైన్ ఒడిశాకు వెళ్లిపోతుండటం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని, ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని అమర్నాథ్ విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం రాజీపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు. వైసీపీ ఎప్పుడూ అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉంటుందని, అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. కేవలం ఒకే ప్రాంతంపై దృష్టి పెట్టి మిగిలిన రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## పూలే సేవలు మరువలేనివి

**మాజీమంత్రులు జీవన్ రెడ్డి, కొప్పుల**

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 (ఈవార్తలు): జ్యోతిబాపూలే సేవలు మరువలేనివని మాజీ మంత్రులు టి.జీవన్రెడ్డి, కొప్పుల ఈశ్వర్ లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీల విద్యకు పాఠశాలను ప్రారంభించిన మహానీయుడని, తన భార్య సావిత్రీబాయికి స్వయంగా చదువు నేర్పి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. వారిద్దరూ కలిసి అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం పూలే సత్యశోధక సమాజ్ను స్థాపించారన్నారు. మూఢనమ్మకాలను వీడి, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించాలని సూచించారు. సామాజిక చైతన్యం, అస్పృశ్యత నివారణకు ఆయన ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, మాజీ జడ్పీ చైర్పర్సన్లు తుల ఉమ, దావ వసంత సురేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 15 నుంచి చేపల వేట నిషేధం



మచిలీపట్నం, ఏప్రిల్ 11 (ఈవార్తలు): ఏపీలో సముద్రంలో చేపల వేటపై నిషేధం అమల్లోకి రానుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు మొత్తం 61 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ నిషేధం కొనసాగుతుంది. ఈ మేరకు రాష్ట్ర మత్స్యశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. సముద్ర జీవ సంపద పరిరక్షణలో భాగంగా ఏటా ఈ నిర్ణయం తీసుకుంటున్నారు. సంతానోత్పత్తి కోసమే ఈ విరామం ప్రతి ఏటా ఏప్రిల్, మే, జూన్ నెలల మధ్య కాలం చేపలు, ఇతర సముద్ర జీవుల సంతానోత్పత్తికి అత్యంత కీలకమైన సమయం. ఈ నేపథ్యంలో సముద్ర జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు, మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం ఏటా ఈ వేట విరామాన్ని ప్రకటిస్తుంది. ఈ సమయంలో మత్స్యకారులు ప్రభుత్వానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించి వేటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 5 వేల జరిమానాతో పాటు వారి వలలను స్వాధీనం చేసుకుని, బోటు రిజిస్ట్రేషన్‌ను ఏడాది పాటు రద్దు చేస్తారు. చేపల వేట విరామ సమయంలో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోంది. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం అందిస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం ఏప్రిల్ 17 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వివరాల సేకరణ చేపట్టనున్నారు. ఇది కాకుండా వేటకు వెళ్లే బోట్లకు డీజిల్ సబ్సిడీ, రాయితీపై ఇంజిన్లు, వలలు, తెప్ప వంటి పరికరాలను కూడా ప్రభుత్వం అందిస్తోంది. ముఖ్యంగా మోటార్ ఇంజిన్ల కొనుగోలుపై 40 శాతం రాయితీ కల్పిస్తున్నారు. భారీగా పెరిగిన బీమా సౌకర్యం మత్స్యకారుల భద్రతకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని భారీగా పెంచారు. గతంలో రూ. 2 లక్షలుగా ఉన్న ఈ బీమాను ఇప్పుడు రూ. 10 లక్షలకు పెంచారు. అలాగే, సాధారణ మరణం లేదా ప్రమాదం సంభవించినా కార్మిక శాఖ ద్వారా రూ. 2 లక్షల పరిహారం అందుతుంది. ఈ బీమా సౌకర్యాలు పొందాలంటే మత్స్యకారులు తప్పనిసరిగా సహకార సంఘంలో సభ్యులై ఉండాలి. అలాగే, ఫిషింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు కలిగి ఉండి, మత్స్యశాఖ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. మరిన్ని వివరాల కోసం సమీపంలోని మత్స్యశాఖ కార్యాలయాలను లేదా గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

# ‘బ్రహ్మోస్’పై ఆగ్నేయాసియా ఆసక్తి

న్యూఢిల్లీ: ఇండో–పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్–రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు ‘ఇండియా నరేటివ్’ తన కథనంలో వివరాలను వెల్లడించింది. ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన ఏ2/ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో–పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత




పెంచింది. ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి. భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో–పసిఫిక్ భూ–వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## గ్లోబల్ టెర్రరిస్ట్.. పాక్!

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద మరణాలు, దాడుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడుతున్నప్పటికీ, పాకిస్థాన్‌లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2026లో పాకిస్థాన్ అగ్రస్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది అక్కడ ఉగ్రవాద సంబంధిత ఘటనల్లో ఏకంగా 1,139 మంది ప్రాణాలు కోల్పోయినట్లు శనివారం విడుదలైన ఒక నివేదిక వెల్లడించింది. మొరాకోకు చెందిన జర్నలిస్ట్, పరిశోధకురాలు ఫాతిమా ఎల్ హాషిమి ‘అమెరికన్ థింకర్’ అనే ఆన్‌లైన్ మ్యాగజైన్‌లో ఈ విషయంపై విశ్లేషించారు. పాకిస్థాన్‌లో హింస ఒక సాధారణ విషయంగా మారిపోయిందని, ఇది దేశ భద్రతా వ్యవస్థ తీవ్రంగా క్షీణిస్తోందనడానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. పాక్‌లో ఉగ్రవాదం పెరగడం ఇది వరుసగా ఆరో ఏడాది అని ఆమె గుర్తుచేశారు. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా మరణాల సంఖ్య పెరిగిందని తెలిపారు. 2025లో జరిగిన దాడుల్లో 74 శాతానికి పైగా, మరణాల్లో 67 శాతం ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సులలోనే నమోదయ్యాయని ఫాతిమా వివరించారు. ఈ ప్రాంతాల్లో పాలన, అభివృద్ధి లేకపోవడం వల్లే అంతర్గత సంఘర్షణలకు కేంద్రంగా మారాయని ఆమె అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక వ్యూహం కేవలం సైనిక చర్యలకే పరిమితమైందని, పాలనాపరమైన సంస్కరణలు, తీవ్రవాదాన్ని నిరోధించే ఇతర చర్యలు బలహీనంగా ఉన్నాయని ఫాతిమా విమర్శించారు. కేవలం సైనిక బలంతో కాకుండా రాజకీయ స్పష్టత, సమర్థవంతమైన పాలన, పొరుగు దేశాలతో (ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌తో) సత్సంబంధాలు వంటి చర్యలు చేపడితేనే పాకిస్థాన్‌లో శాంతి నెలకొంటుందని ఆమె స్పష్టం చేశారు.

## మా చమురు బాగుంటుంది

వాషింగ్టన్: ఒకవైపు అమెరికా, ఇరాన్ మధ్య కీలక శాంతి చర్చలు జరుగుతుండగా, మరోవైపు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశ ఇంధన శక్తిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యత కలిగిన చమురు, సహజవాయువు నిల్వలు అమెరికా సొంతమని ఆయన గర్వంగా ప్రకటించారు. ఈ మేరకు శనివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్రూత్ సోషల్’లో ఒక పోస్ట్ పెట్టారు. “ప్రపంచంలోనే అతిపెద్ద ఖాళీ చమురు ట్యాంకర్లు అమెరికా వైపు వస్తున్నాయి. అత్యుత్తమ నాణ్యత గల చమురు, గ్యాస్ లోడ్ చేసేందుకు మేం ఎదురుచూస్తున్నాం... త్వరగా రండి!” అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ప్రపంచంలోని తదుపరి రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కంటే అమెరికా వద్దే ఎక్కువ, నాణ్యమైన చమురు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించి శాంతిని నెలకొల్పే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ ప్రతినిధి బృందాలు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు చేరుకున్నాయి. అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, మధ్యప్రాచ్యంలో అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్‌లతో కూడిన బృందం హాజరైంది. ఇరాన్ నుంచి పార్లమెంట్ స్పీకర్ బఘేర్ ఘలీబాఫ్ నేతృత్వంలో విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సహా 71 మంది సభ్యుల బృందం చర్చల్లో పాల్గొంటోంది.

# లైంగిక దాడి.. గొంతు కోసి హత్య

**5 ఏళ్ల బాలుడి హత్య కేసులో షాకింగ్ నిజాలు**

పాట్నా: బీహార్‌లోని జేహనాబాద్‌లో ఓ రెసిడెన్షియల్ పాఠశాల హాస్టల్‌లో జరిగిన ఐదేళ్ల బాలుడి దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. పాఠశాల క్యాంటీన్‌లో పనిచేసే గార్డే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. బాలుడిపై లైంగిక దాడి చేసి, ఆ తర్వాత గొంతు కోసి చంపినట్లు నిందితుడు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. హత్యకు ఉపయోగించిన పదునైన బ్లేడును స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితుడు ముఖేష్ అలియాస్ సుదామా (46)ను అరెస్ట్ చేశారు. అంతకుముందు ఈ కేసులో హాస్టల్ నిర్వాహకుడు తరుణ్ కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. విచారణలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖేష్‌ను చాలా ఏళ్ల క్రితమే భార్య వదిలి వెళ్లిపోయింది. దీంతో హాస్టల్‌లోని పిల్లలు అతడిని ‘నపుంసకుడు’ అని ఎగతాళి చేసేవారని, ఈ కారణంగా అతను తీవ్ర మనోవేదనతో ఉన్నాడని ఎస్పీ అప్రజిత్ లోహన్ చెప్పారు. అంతేగాక హాస్టల్ నిర్వాహకుడితో కూడా



ముఖేష్‌కు గొడవలున్నాయని, హాస్టల్ పేరు చెడగొట్టి మూసివేయిస్తానని బెదిరించినట్లు ఎస్పీ తెలిపారు. గత ఆదివారం రాత్రి నిందితుడు బాలుడిని తన గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలుడు కేకలు వేసి విషయం బయటపెడతాడనే భయంతో గొంతు కోసి చంపేశాడు. అనంతరం మృతదేహాన్ని హాస్టల్ మెట్లపై పడేశాడు. మరుసటి రోజు ఉదయం, హాస్టల్ నిర్వాహకుడు బాబు తండ్రికి ఫోన్ చేసి, బాలుడిని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు చెప్పారు. అక్కడికి వెళ్లిన తండ్రి, తన కొడుకు గొంతు కోసి, జననాంగాలు ఛిద్రమై ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. మెరుగైన చికిత్స కోసం పాట్నాలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే బాలుడు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై పోలీసులు పోక్సో చట్టంతో పాటు అత్యాచారం, హత్య సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. విచారణలో లభించిన కీలక ఆధారాలతో ముఖేష్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా, నేరాన్ని అంగీకరించాడని ఎస్పీ లోహన్ తెలిపారు. నేరం జరిగినప్పుడు తాను మద్యం మత్తులో ఉన్నట్లు నిందితుడు చెప్పాడని ఆయన పేర్కొన్నారు.

# ప్రపంచ లావాదేవీల్లో సగం మనవే

**రియల్ టైం చెల్లింపుల్లో 49 శాతం వాటా**

న్యూఢిల్లీ: భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ఇవాళ్టితో పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రియల్–టైమ్ చెల్లింపుల లావాదేవీల్లో ఏకంగా 49 శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపింది. గణాంకాల ప్రకారం కేవలం 2026 జనవరి నెలలోనే యూపీఐ ద్వారా 21.70 బిలియన్ల లావాదేవీలు జరిగాయి. వీటి విలువ రూ. 28.33 లక్షల కోట్లు. దేశంలోని మొత్తం రిటైల్ డిజిటల్ లావాదేవీల్లో 81 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రారంభమైన నాటి నుంచి లావాదేవీల పరిమాణంలో 12,000 రెట్లు, విలువలో 4,000 రెట్లకు పైగా వృద్ధిని యూపీఐ నమోదు




చేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సైతం యూపీఐని ప్రపంచంలోనే అతిపెద్ద రియల్–టైమ్ చెల్లింపుల వ్యవస్థగా అభివర్ణించింది. కేవలం లావాదేవీల సంఖ్యకే పరిమితం కాకుండా యూపీఐ సామాన్యుడి జీవితంలో భాగమైంది. ఆటోరిక్షా డ్రైవర్ల నుంచి వీధి వ్యాపారులు, గ్రామీణ మార్కెట్ల వరకు దీని సేవలు విస్తరించాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య, అధికారిక, అనధికారిక ఆర్థిక వ్యవస్థల మధ్య అంతరాన్ని తగ్గించి, ఆర్థిక సమ్మిళితత్వానికి మార్గం వేసిందని ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది. భారత యూపీఐ వ్యవస్థ పనితీరు, భద్రత, వేగాన్ని ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రశంసించాయి. ప్రస్తుతం యూఏఈ, సింగపూర్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్ సహా 8 దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యూపీఐ లైట్, యూపీఐ ఆటోపే, క్రెడిట్ ఆన్ యూపీఐ వంటి కొత్త సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు. దశాబ్ద కాలంలోనే దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, నేడు ప్రపంచానికే ఆదర్శంగా నిలవడం గమనార్హం.

## హెడ్గేవార్‌కు రణవీర్ సింగ్ నివాళి

**మోహన్ భగవత్‌తో భేటీ**

నాగ్‌పూర్: బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్‌తో భేటీ అయ్యారు. నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం ముంబై నుంచి ప్రత్యేక విమానంలో నాగ్‌పూర్‌కు చేరుకున్న రణ్‌వీర్, నేరుగా రేషిమ్‌బాగ్‌లోని హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లారు. అక్కడ ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు నివాళులర్పించారు. అనంతరం మోహన్ భగవత్‌తో రణ్‌వీర్ సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య సంభాషణ ఫలప్రదంగా సాగినట్లు తెలుస్తోంది. ఈ పర్యటనకు రణ్‌వీర్ సంప్రదాయబద్ధంగా తెల్లటి కుర్తా పైజామాలో హాజరయ్యారు. రణ్‌వీర్ పర్యటనను, భేటీని ఆర్ఎస్ఎస్ వర్గాలు సైతం ధ్రువీకరించాయి. సాయంత్రం 4 గంటలకు నాగ్‌పూర్‌కు వచ్చిన ఆయన, రాత్రి 8 గంటల సమయంలో తిరిగి ముంబైకి పయనమయ్యారు. గతంలో విజయదశమి సందర్భంగా ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల వేళ రణ్‌వీర్ ఆ సంస్థకు శుభాకాంక్షలు తెలిపిన విషయం తెలిసిందే. గత 100 ఏళ్లుగా సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులోనూ స్ఫూర్తినివ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఇక సినిమాల విషయానికొస్తే, రణ్‌వీర్ సింగ్ ప్రస్తుతం ‘ధురంధర్: ది రివెంజ్’ చిత్ర విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 19న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. 2025లో వచ్చిన ‘ధురంధర్’ చిత్రానికి ఇది సీక్వెల్‌గా తెరకెక్కింది. ఈ రెండు చిత్రాలు కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## బీజేపీ వ్యూహాలు బెంగాల్‌లో పనిచేయవు: శత్రుఘ్న సిన్హా

పాట్నా: తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ, ప్రముఖ నటుడు శత్రుఘ్న సిన్హా బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రాజకీయ వ్యూహాలు ఏమాత్రం పనిచేయవని ఆయన స్పష్టం చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలను పార్టీలో చేర్చుకుని, వారికి ‘క్లీన్’ చిట్ ఇచ్చే ‘వాషింగ్ మెషీన్’లా బీజేపీ మారిందని ఆయన ఘాటుగా విమర్శించారు. శనివారం నాడు పాట్నాలో మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల వైరల్ అయిన ఓ వీడియోలో వాస్తవాలు ఉన్నాయని, బీజేపీ కుట్రలను అది బట్టబయలు చేసిందని సిన్హా పేర్కొన్నారు. టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ తన చాకచక్యంతో బీజేపీ ‘వెయ్యి కోట్ల డీల్’ కుంభకోణాన్ని బయటపెట్టారని, దాని ప్రభావం ఇప్పుడు దేశవ్యాప్తంగా కనిపిస్తోందని అన్నారు. పెద్ద కుంభకోణాల్లో ఆరోపణలు ఎదుర్కొన్న వారు బీజేపీలో చేరిన తర్వాత కీలక పదవులు పొందుతున్నారని, మహారాష్ట్రలో జరిగిన పరిణామాలే ఇందుకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా



## చాట్ జీపీటీ సీఈవో ఇంటిపై పెట్రోల్ బాంబు దాడి

శాన్‌ఫ్రాన్సిస్కో: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అగ్రగామి సంస్థ అయిన ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ నివాసమే లక్ష్యంగా జరిగిన దాడి అంతర్జాతీయంగా సంచలనం సృష్టిస్తోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఆయన ఇంటిపై శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4.12 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి మొలటోవ్ కాక్‌టెయిల్ (పెట్రోలు బాంబు) విసిరారు. ఈ దాడి ధాటికి ఇంటి ప్రధాన గేటు వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు ధ్రువీకరించారు. అయితే దాడి జరిగిన సమయంలో ఆల్ట్‌మన్ ఇంట్లోనే ఉన్నారా? లేదా? అన్న అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ దాడి జరిగిన కొద్దిసేపటికే ఓపెన్‌ఏఐ ప్రధాన కార్యాలయానికి కూడా నిప్పు పెడతామంటూ దుండగుల నుంచి బెదిరింపులు రావడం మరింత ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించి దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాక్ష్యాధారాల ఆధారంగా 20 ఏళ్ల ఒక యువకుడిని అనుమానితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఏఐ సాంకేతికతపై ఉన్న వ్యతిరేకతతో ఈ దాడికి పాల్పడ్డారా? లేక వ్యక్తిగత కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో విచారణ సాగుతోంది. ఓపెన్‌ఏఐ ప్రతినిధులు కూడా ఈ దాడిని ధ్రువీకరిస్తూ, దర్యాప్తులో పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని వెల్లడించారు. నగర నడిబొడ్డున ఒక ప్రముఖ టెక్ దిగ్గజం ఇంటిపైనే ఇలాంటి దాడి జరగడం సిలికాన్ వ్యాలీలోని ప్రముఖులను భయాందోళనలకు గురిచేస్తోంది.




## గుజరాత్‌ను మించిన ఉత్సాహం

**బర్ధమాన్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు. అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## ఇరాన్‌కు చైనా విధ్వంసక క్షిపణులు

**అమెరికా సంచలన ఆరోపణలు**

న్యూయార్క్: అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చల వేళ అమెరికా తన నిఘా వర్గాలను ఉటంకిస్తూ చైనాపై సంచలన ఆరోపణలు చేసింది. డ్రాగన్ కంట్రీ ఇరాన్‌కు రహస్యంగా విమాన విధ్వంసక క్షిపణులను సరఫరా చేస్తోందని ఆరోపించింది. ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం ఇరాన్‌తో చర్చలకు సిద్ధమవుతున్న సమయంలో ఈ ఆరోపణలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికా నిఘా వర్గాల ప్రకారం.. చైనా నుంచి ఇరాన్‌కు మ్యాన్‌ప్యాడ్స్ అందుతున్నాయి. భుజంపై నుంచి ప్రయోగించే ఈ క్షిపణులు తక్కువ ఎత్తులో ప్రయాణించే యుద్ధ విమానాలు, హెలికాప్టర్లను సులభంగా కూల్చివేయగలవు. అంతర్జాతీయంగా విమర్శలు రాకుండా ఉండేందుకు చైనా ఈ ఆయుధాలను నేరుగా కాకుండా మూడో దేశం ద్వారా ఇరాన్‌కు చేరవేస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం అమలులో ఉన్న కాల్పుల విరమణ సమయాన్ని ఇరాన్ తన ఆయుధ సంపత్తిని తిరిగి సమకూర్చుకోవడానికి ఉపయోగించుకుంటోందని అమెరికా అనుమానిస్తోంది. ఒకవేళ యుద్ధం మళ్లీ మొదలైతే ఈ క్షిపణులు అమెరికా విమానాలకు పెను ముప్పుగా మారతాయని ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో ‘మమ్మల్ని మోసం చేయాలని చూడొద్దు’ అని జేడీ వాన్స్ ఇప్పటికే ఇరాన్‌ను గట్టిగా హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను చైనా ఖండించింది. తాము ఏ దేశానికీ ఆయుధాలు సరఫరా చేయడం లేదని, బాధ్యతాయుతమైన దేశంగా శాంతి చర్చలకే మద్దతిస్తామని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. ఈ తాజా పరిణామాలతో ఇస్లామాబాద్ చర్చలపై నీలినీడలు కమ్ముకున్నాయి. చైనా తన వైఖరి మార్చుకోకపోతే, వచ్చే నెలలో జరగాల్సిన ట్రంప్–జిన్‌పింగ్ భేటీపైనా దీని ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 2028 నుంచి పెట్రో బైక్స్ రిజిస్ట్రేషన్ల బంద్!

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంపై పోరులో భాగంగా బీజేపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. నగరంలో పెట్రోల్ టూ–వీలర్ల వినియోగాన్ని దశలవారీగా తగ్గించే లక్ష్యంతో కొత్త ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పాలసీ ముసాయిదాను శనివారం విడుదల చేసింది. ఈ ముసాయిదా ప్రకారం.. 2028 ఏప్రిల్ 1 నుంచి దేశ రాజధానిలో కొత్త పెట్రోల్ టూ–వీలర్ల (బైకులు, స్కూటర్లు) రిజిస్ట్రేషన్లను పూర్తిగా నిలిపివేయనున్నారు. అంతకంటే ముందుగానే, 2027 జనవరి 1 నుంచే కొత్త పెట్రోల్ లేదా సీఎన్‌జీ ఆటో రిక్షాల రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించనున్నారు. 2030 నాటికి ఢిల్లీని పూర్తిస్థాయి ఈవీ నగరంగా మార్చడమే లక్ష్యంగా ఈ ప్రణాళికను రూపొందించారు. ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ రాయితీలను ప్రకటించింది. మొదటి ఏడాదిలో ఈవీ టూ–వీలర్ కొనుగోలు చేసేవారికి రూ.30,000 వరకు సబ్సిడీ, రోడ్డు ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వనున్నారు. అలాగే, పాత పెట్రోల్ వాహనాన్ని తుక్కుగా మార్చి కొత్త ఈవీ కొంటే అదనంగా రూ.10,000 ప్రోత్సాహకం అందిస్తారు. ప్రతి ఈవీ డీలర్ వద్ద పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ తప్పనిసరి చేయడంతో పాటు, ఇళ్ల వద్ద ఛార్జింగ్ పాయింట్ల కోసం సింగిల్ విండో విధానం తీసుకురానున్నారు. ప్రస్తుతం ఇది ముసాయిదా దశలోనే ఉంది. ఈ పాలసీపై ప్రజల నుంచి అభిప్రాయాలను 2026 మే 1 వరకు స్వీకరించి, ఆ తర్వాత ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఢిల్లీలో శీతాకాలంలో పెరిగే వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలు 23 శాతం కారణమవుతున్నాయని అంచనా. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది.

## క్యా బాత్ హై..!

**మోదీ, రాహుల్ గాంధీ సంభాషణ.. పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం**

న్యూఢిల్లీ: దేశ రాజకీయాల్లో ఉప్పు– నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. శనివారం మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లోని ‘ప్రేరణ స్థల్’ వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూలే విగ్రహానికి నివాళులర్పించగా... అనంతరం ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకోగానే సమయానికే రాహుల్ గాంధీ అక్కడకు చేరుకున్నారు. వాహనం దిగి వచ్చిన మోదీకి రాహుల్ మర్యాదపూర్వంగా నమస్కరించారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం ఇస్తున్నట్లుగా ఉన్న ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ వాగ్యుద్ధం నడుస్తున్న తరుణంలో, పార్లమెంట్ సాక్షిగా ఇద్దరు అగ్రనేతలు ఇలా సౌహార్దపూర్వక వాతావరణంలో మాట్లాడుకోవడం విశేషం. సభలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, దేశం గర్వించదగ్గ మహాత్ముని జయంతి వేడుకల్లో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి కలిసి కనిపించడం ప్రశంసనీయం.

లవ్లీ చిత్రం


కృతి శెట్టి

# మెగా ఫ్యామిలీ నుంచి మల్టీస్టారర్?



టాలీవుడ్‌లో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిరంజీవి నుంచి రామ్ చరణ్, అల్లు అర్జున్ వరకు ఒక్కొక్కరు తమకంటూ ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని ఏర్పరుచుకున్నారు. అలాంటి మెగా హీరోలంతా ఒకే సినిమాలో కనిపిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోవడమే అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఇప్పుడు అలాంటి ఒక క్రేజీ గాసిప్ టాలీవుడ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. మెగాస్టార్ చిరంజీవి ఓ స్పెషల్ ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నారని, అందులో మెగా ఫ్యామిలీకి చెందిన పలువురు హీరోలు కలిసి నటించే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. భారీ స్థాయిలో మల్టీస్టారర్‌గా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కించాలనే ఆలోచన ఉందన్న టాక్ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాబట్టి ఇది కేవలం గాసిప్ మాత్రమేనా? లేక నిజంగా ఏదైనా ప్లాన్ జరుగుతోందా? అన్నది ఇంకా స్పష్టత రాలేదు. ఇదిలా ఉంటే, ప్రస్తుతం చిరంజీవి తన సొంత ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. దర్శకుడు బాబీతో ఒక సినిమా చేసేందుకు సిద్ధమవుతుండగా, మరోవైపు 'విశ్వంభర' వంటి భారీ ప్రాజెక్ట్‌లో కూడా నటిస్తున్నారు. అదే సమయంలో రామ్ చరణ్, అల్లు అర్జున్ కూడా తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అందరి డేట్స్ సమన్వయం చేయడం అంత సులభం కాదని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



# నావి 19 చిత్రాలు క్యాన్సిల్ అయ్యాయి: హరీశ్ శంకర్

తాను చేసింది తొమ్మిది చిత్రాలైతే క్యాన్సిలైంది 19 చిత్రాలు అని దర్శకుడు హరీశ్ శంకర్ తెలిపాడు. తిరువీర్ నటించిన 'పాపం ప్రతాప్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. "సారీ తిరువీర్.. ఇప్పటివరకూ నువ్వు నటించిన చిత్రాలు చూడలేదు. ఈ ట్రైలర్ చూసినప్పుడు మీ యాక్టింగ్ నాకెంతో నచ్చింది. ట్రైలర్ చూస్తున్నంతసేపు స్క్రీన్‌పై ప్రతాప్ మాత్రమే కనిపించాడు. దుర్గా నరేశ్ ఎంతో కష్టపడి ఈ సినిమా తెరకెక్కించారు. గతంలో ఆయన చేయాలనుకున్న చాలా సినిమాలు క్యాన్సిల్ అయ్యాయని తెలిసింది. నరేశ్.. మీకో విషయం చెబుతున్నా నేను చేసింది కేవలం తొమ్మిది సినిమాలైతే, క్యాన్సిలైంది మాత్రం 19 చిత్రాలు. ప్రెస్‌మీట్‌లు పెట్టి హీరోలు ఓకే చేసి, ఎల్లుండి ముహూర్తం అనగా ఈరోజు క్యాన్సిల్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాబట్టి, మనం ఇక్కడికి వచ్చింది నచ్చిన పని చేయడానికి మాత్రమే. నచ్చిన పని చేస్తే మనం సక్సెస్ అయినట్టే. మనకు నచ్చిన పని చేసి.. ప్రేక్షకులకు కూడా నచ్చితే అది బోనస్ అవుతుంది' అని హరీశ్ శంకర్ తెలిపారు.

# 16 నుంచి ఓటీటీలోకి ఉస్తాద్




పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీని స్ట్రీమింగ్‌కు సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు.

# నా నుంచి బూతు కంటెంట్ రాదు: అన్నా రేష్మ రాజన్

ఈ మధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ గోల ఎక్కువైపోయింది. చాలామంది సబ్‌స్క్రిప్షన్ అనగానే అక్కడేదో బూతు కంటెంట్ ఉంటుందని భావిస్తున్నారు. తన దగ్గర మాత్రం అలాంటివి ఆశించొద్దంటోంది మలయాళ నటి అన్నా రేష్మ రాజన్. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. నా అకౌంట్‌లో సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను రెండేళ్ల క్రితమే ప్రారంభించాను. దాని ద్వారా మీ అందరితో కనెక్ట్ అయ్యాను. సబ్‌స్క్రిప్షన్ వల్ల నా రీల్స్, ఫోటోలు మీకు ముందుగానే వస్తాయి. అలాగే మీరు నాతో కాస్త ఎక్కువగా కనెక్ట్ అవొచ్చు. అంతే తప్ప సబ్‌స్క్రిప్షన్ అంటే అక్కడేదో బూతు కంటెంట్ ఉంటుందని కాదు. కేవలం క్వాలిటీ, సృజనాత్మకత, గౌరవప్రదమైన సంభాషణలు మాత్రమే ఉంటాయి. కాబట్టి దయచేసి మీరు ఏదో ఊహించి రాకండి. కేవలం వృత్తిపరమైన విషయాలు మాత్రమే ఉంటాయని మీకు క్లియర్‌గా చెప్తున్నా అని రాసుకొచ్చింది. ఇది చూసిన అభిమానులు మంచి పని చేశావని మెచ్చుకుంటున్నారు.





# దాని వెనుక ఎంతో శ్రమ

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందే పైరసీ బారిన పడటం సినీ పరిశ్రమను తీవ్రంగా కలవరపెడుతోంది. థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ సినిమా అనూహ్యంగా ఆన్‌లైన్‌లో హెచ్‌డీ ప్రింట్ల రూపంలో లీక్ కావడంతో మేకర్స్‌తో పాటు అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఈ ఘటనపై హీరోయిన్ పూజా హెగ్డే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో స్పందిస్తూ.. ఒక సినిమా అనేది అనేక మంది శ్రమ, త్యాగాల ఫలితం. మా సినిమా ఇలా లీక్ కావడం ఎంతో బాధాకరం. దయచేసి పైరసీని ప్రోత్సహించకండి" అంటూ భావోద్వేగంగా విజ్ఞప్తి చేశారు. ప్రేక్షకులు థియేటర్లలోనే సినిమాను చూసి ప్రోత్సహించాలని కోరారు.



# 'రణబాలి' యూనిట్2కు విరోష్ ట్రీట్

సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ అలాగే నేషనల్ క్రష్ రష్మిక మందన్నలు రీసెంట్ గానే పెళ్లి చేసుకొని ఒకటైన సంగతి అందరికీ తెలిసిందే. ఈ పెళ్లి తర్వాత ఇద్దరూ మళ్లీ సినిమాల్లో బిజీగా కనిపిస్తూనే ఇంకోపక్క తమ దాంపత్య జీవితాన్ని అన్యోన్యంగా సాగిస్తున్నారు. ఇలా పెళ్లి తర్వాత కొన్ని మధుర క్షణాలు సోషల్ మీడియాలో కూడా వైరల్ గా మారాయి. ఇక ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కలిసి చేస్తున్న భారీ సినిమా రణబాలి మేకర్స్ ఓ స్పెషల్ ట్రీట్ ని సెట్స్ లో ఇచ్చారు. ఈ యువ జంట చేత కేక్ కట్ చేయించి సెట్స్ లో తమ వంతుగా పెళ్లి శుభాకాంక్షలు అందజేశారు. దీనితో ఈ బ్యూటిఫుల్ పిక్ ఇప్పుడు సోషల్ మీడియాలో సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. ఇక ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని యువ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ సెప్టెంబర్ 11న సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది.

# రెండ్రోజులు నిద్రే లేదు

'పవళ మల్లి' సాంగ్‌తో యువతను విశేషంగా ఆకట్టుకున్నారు నటి కయాదు లోహర్, సంగీత దర్శకుడు సాయి అభయంకర్. గత నెలలో విడుదలైన ఈ పాట సూపర్‌హిట్ కావడంపై తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కయాదు స్పందించారు. ఈ సాంగ్‌లో తాను ఎలా నటించాల్సి వచ్చిందో చెప్పారు. ఈ పాట కోసం తాను రెండు రోజులు నిద్రపోలేదన్నారు. 'పవళమల్లిలో అనుకోకుండా భాగమయ్యా. ఓసారి అర్ధరాత్రి 2 గంటల సమయంలో సంగీత దర్శకుడు సాయి నుంచి ఫోన్ వచ్చింది. ఆ టైమ్‌లో ఫోన్ చేసేసరికి కంగారుపడ్డా. ఏమైందని అడిగితే.. తానొక పాట కంపోజ్ చేశానని చాలా బాగా వచ్చిందన్నాడు. ఆ పాటలో భాగం కావాలని కోరాడు. ఆ తర్వాత నేనూ ఆ పాట విన్నా. నాకు బాగా నచ్చింది. వెంటనే ఓకే చెప్పా. ఎంజాయ్ చేస్తూ సాంగ్ చేశాం. దీని కోసం రెండు రోజులపాటు నిద్రలేకుండా రిహార్సల్స్ చేశాం. ప్రేక్షకులు మా సాంగ్‌ను ఫుల్ ఎంజాయ్ చేశారు. అందుకు సంతోషంగా అనిపించింది' అని కయాదు లోహర్ పేర్కొంది.





బంతి పడిందా.. బౌండరీ చేరిందా!

# ఎవడైతే నాకేంటి?

## సిరాజ్, బుమ్రా, భువీ ఎవరైనా ఒకటే.. అంతర్జాతీయ బౌలర్లకూ వైభవ్ చుక్కలు

**ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న 15 ఏళ్ల సిక్సర్ల పిడుగు వైభవ్ సూర్యవంశీ తన దూకుడుతో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షిస్తున్నాడు. సాధారణంగా బ్యాటర్లు క్రీజులోకి రాగానే పిచ్ పరిస్థితిని అంచనా వేయడానికి కొంత సమయం తీసుకుంటారు.**

**కానీ వైభవ్ సూర్యవంశీ మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. తాను ఎదుర్కొనే మ్యాచ్‌లోని మొదటి బంతికే బౌండరీ బాదడం ఈ కుర్రాడికి అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఏకంగా 6 సార్లు మ్యాచ్ ప్రారంభమైన తొలి బంతికే బౌండరీ కొట్టి రికార్డు సృష్టించాడు. ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో అత్యంత డేంజరస్ బౌలర్లుగా పేరుగాంచిన జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వంటి వారిని కూడా వైభవ్ వదలలేదు.**

ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా వేసిన తొలి బంతికే భారీ సిక్సర్ బాదిన ఈ కుర్రాడు.. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సిరాజ్ బౌలింగ్‌లో ఫోర్‌తో తన ఖాతాను ప్రారంభించాడు. ఇక సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ వేసిన యార్కర్ లెంగ్త్ బంతిని కూడా ఆర్సీబీపై ఫోర్‌గా మలిచి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. వైభవ్ సూర్యవంశీ తన ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించినప్పటి నుంచే ఈ దూకుడును ప్రదర్శిస్తున్నాడు. 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై అరంగేట్రం చేసిన వైభవ్.. శార్దూల్ ఠాకూర్ వేసిన తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. అదే సీజన్‌లో కేకేఆర్ బౌలర్ వైభవ్ అరోరా బౌలింగ్‌లో కూడా ఫోర్‌తో ఇన్నింగ్స్ మొదలుపెట్టాడు. ఈ సీజన్ ప్రారంభ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ మాట్ హెన్రీని సైతం తొలి బంతికే ఫోర్ కొట్టి తన అటాకింగ్ మైండ్‌సెట్‌ను నిరూపించుకున్నాడు. వైభవ్ సూర్యవంశీ అనుసరిస్తున్న ఈ వ్యూహం ప్రత్యర్థి బౌలర్లను వెంటనే రక్షణాత్మక ధోరణిలోకి నెట్టివేస్తోంది. ఎదురుగా ఉన్నది ఎంతటి దిగ్గజ బౌలర్ అయినా సరే ఏమాత్రం భయం లేకుండా బ్యాట్ ఝులిపించడం ఈ వండర్ కిడ్ ప్రత్యేకత. కేవలం 15 ఏళ్ల వయసులోనే బుమ్రా వంటి బౌలర్లపై సిక్సర్లు బాదుతున్న వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ భవిష్యత్ ఆశాకిరణంగా మారుతున్నాడని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

క్రికెట్ అనేది కేవలం అనుభవజ్ఞుల ఆట మాత్రమే కాదు, అసాధారణ ప్రతిభ ఉంటే వయసుతో సంబంధం లేదని వైభవ్ సూర్యవంశీ నిరూపిస్తున్నాడు. 2011లో బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో జన్మించిన వైభవ్, కేవలం 12 ఏళ్ల వయసులోనే రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసి రికార్డు సృష్టించాడు. అతని ప్రతిభకు నిదర్శనం ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు అతడిని రూ.1.10 కోట్లకు కొనుగోలు చేయడం. ఐపీఎల్ చరిత్రలో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడు (14 ఏళ్ల 23 రోజులు). గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, టీ20 క్రికెట్‌లో అతి పిన్న వయసులో సెంచరీ సాధించిన వీరుడిగా నిలిచాడు. ఆస్ట్రేలియా అండర్-19 జట్టుపై కేవలం 58 బంతుల్లో సెంచరీ చేసి, యూత్ టెస్టుల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. 2026 అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై 80 బంతుల్లో 175 పరుగులు చేసి భారత్‌కు టైటిల్‌ను అందించాడు. 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు.



## సూపర్ ఆడినవ్

### వైభవ్‌కు కోహ్లీ ప్రశంసలు.. ఆటోగ్రాఫ్

ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆటకు దిగ్గజాలు ఫిదా అవుతున్నారు. అనామక బౌలర్లను అలవోకగా బాదేస్తున్న వైభవ్.. ప్రపంచ స్థాయి పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్, హేజిల్‌వుడ్‌లను సునాయసంగా ఎదుర్కోవడం చూసి 'వారెవ్వా ఏమన్నా టాలెంటా' అని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ చిచ్చరపిడుగు వీరకొట్టుడును ప్రత్యక్షంగా వీక్షించిన విరాట్ కోహ్లీ సైతం 'భలే ఆడావు చిన్నోడా' అని కితాబిచ్చాడు. అంతేనా.. మ్యాచ్ అనంతరం వైభవ్‌కు ప్రేమగా ఆటోగ్రాఫ్ ఇచ్చి జోరు ఇలానే సాగనీ అని మనస్ఫూర్తిగా అభినందించాడు విరాట్. వరల్డ్ క్లాస్ బౌలర్లను సైతం అలవోకగా ఎదుర్కొంటున్న అతడి ధైర్యం, ప్రతిభను కొనియాడిన విరాట్ మ్యాచ్ అనంతరం ఆటోగ్రాఫ్ ఇచ్చాడు. వెల్‌డన్ వైభవ్ అని వైభవ్ క్యాప్ మీద సంతకం చేశాడు కోహ్లీ. ఆర్సీబీపై 78 పరుగులతో రాణించిన ఈ కుర్ర పవర్ హిట్టర్ రాజస్థాన్ నాలుగో విజయంలో కీలకమయ్యాడు. పవర్ ప్లేలోనే అర్ధ శతకం బాదేసి బెంగళూరు నుంచి విజయాన్ని లాగేసుకున్నందుకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'తో పాటు ఆరెంజ్ క్యాప్(300 పరుగులు)ను కూడా అందుకున్నాడీ డాషింగ్ బ్యాటర్. కొసమెరుపు ఏంటంటే.. ఈ మ్యాచ్‌లో వైభవ్ తుఫాన్ ఇన్నింగ్స్‌ను విరాట్ అద్భుత క్యాచ్‌తో ముగించాడు.

## సీనియర్ల ప్రశంసలు..

వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చేస్తున్న తీరు చూస్తుంటే, అతనికి భారత టీ20 జట్టులో చోటు ఖాయంగా కనిపిస్తోంది. శుభ్‌మన్ గిల్ కంటే మెరుగ్గా అతను ఇన్నింగ్స్ ప్రారంభించగలడు

- సునీల్ గవాస్కర్

వైభవ్ ఆట తీరు నాకు చిన్నప్పటి సచిన్ టెండూల్కర్‌ను గుర్తు చేస్తోంది. ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ మ్యాథ్యూ హేడెన్ కూడా అతని వయసును నమ్మలేకపోయారు.

- రవిశాస్త్రి

అతని బ్యాట్ స్పీడ్, పవర్ హిట్టింగ్ సామర్థ్యం అద్భుతం. అతను టీమ్ ఇండియాకు ఆడటం అనేది కేవలం సమయం మాత్రమే. కాకపోతే క్రమశిక్షణతో ఉండాలి.

- యువరాజ్ సింగ్

అతను సిక్సర్లు, ఫోర్లు కొట్టే విధానం చూస్తుంటే ఒక నిపుణుడిలా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ బౌలర్లను అతను ఎదుర్కొనే తీరు నమ్మశక్యం కాదు. ఇండియాకు ఒక వజ్రం దొరికింది.

- ఏబీ డివిలియర్స్

## బంగ్లా.. భారత్ వ్యతిరేక కుట్ర!

టీ20 ప్రపంచకప్-2026 టోర్నమెంట్ సమయంలో బంగ్లాదేశ్ వ్యవహరించిన తీరు సరికాదని ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) మాజీ సీఈవో అష్రాఫుల్ హక్ అన్నాడు. భారత వ్యతిరేక సెంటిమెంట్‌తో కొంతమంది పన్నిన కుట్రలో బంగ్లా క్రికెట్ బోర్డు మాజీ చీఫ్ భాగమై ఉంటారని అభిప్రాయపడ్డాడు. వీరి నిర్ణయాల కారణంగా బంగ్లా క్రికెట్ చాలా నష్టపోవాల్సి వచ్చిందని పేర్కొన్నాడు. కాగా షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో ఏర్పడ్డ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసింది. అక్కడి నేతలు కొంతమంది ఈశాన్య భారతం గురించి అవాకులు చెవాకులు పేలగా.. అదే సమయంలో బంగ్లాలో మైనారిటీ హిందువులపై దాడులు పెరిగాయి. ఈ నేపథ్యంలో భారత్- బంగ్లాదేశ్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు పెరగగా.. ఐపీఎల్ నుంచి బంగ్లా ఫాస్ట్‌బౌలర్ ముస్తాఫిజుర్ రహమాన్‌ను బీసీసీఐ తొలగించింది. దీంతో తమకు భారత్‌లో భద్రత కరువు




అంటూ బంగ్లా బోర్డు.. టీ20 ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌కు రాబోమని పట్టుబట్టింది. తమ వేదికను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి విజ్ఞప్తి చేయగా.. బంగ్లా వాదనలో నిజం లేదని పేర్కొంటూ ఇందుకు ఐసీసీ నిరాకరించింది. దీంతో ప్రభుత్వ నిర్ణయం ప్రకారం తాము టోర్నీ నుంచి తప్పుకొంటున్నట్లు బీసీబీ ప్రకటించింది. అయితే, బంగ్లా ఆటగాళ్లు మాత్రం టీ20 ప్రపంచకప్ ఆడాలనే కోరిక గురించి పలుమార్లు బయటపెట్టారు. మొత్తానికి అప్పటి బీసీబీ తీసుకున్న నిర్ణయం వల్ల బంగ్లాదేశ్ ఐసీసీ టోర్నీ ఆడే అవకాశం కోల్పోవడంతో పాటు.. భారత్ క్రికెట్‌తో సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పునరుద్ధరణ చర్యలు చేపట్టింది. ద్వైపాక్షిక సిరీస్‌లను కొనసాగించాల్సిందిగా బీసీసీఐకి ఇటీవలే బీసీబీ కొత్త యాజమాన్యం లేఖ రాసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఏసీసీ మాజీ సీఈవో అష్రాఫుల్ హక్ తాజాగా రెవ్‌స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. "అప్పటి బీసీబీ చీఫ అమినుల్ ఇస్లాం బుల్‌బుల్ తీసుకున్న నిర్ణయం నన్ను ఆశ్చర్యపరిచింది. క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ భారత్‌కు వెళ్లవద్దని పన్నిన కుట్రలో ఆయన ఇరుక్కున్నట్లు అనిపించింది. ఆసిఫ్ చెప్పగానే తాము భారత్‌కు వెళ్లట్లేదంటూ అమినుల్ ప్రకటించేశారు. ఆయన ఆటగాళ్ల తరఫున నిలబడాల్సింది. 'మేము ఇండియాకు వెళ్తాము. టోర్నీ ఆడతాము. ఆటగాళ్లు ఇదే కోరుకుంటున్నారు. మ్యాచ్‌లు సజావుగా సాగేలా సహకరిస్తామని ఒప్పందాల మీద సంతకాలు కూడా చేశాము' అని గట్టిగా చెప్పాల్సింది. అప్పుడైనా ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చి ఉండేది. కానీ ఈ విషయంలో ఆసిఫ్‌దే తుది నిర్ణయం.. సొంత నిర్ణయం కూడా అనిపించింది. తమకున్న భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌ను ఆటపై రుద్దాలని ఆయన ఎందుకు అనుకున్నాడో అర్థం కాలేదు. అతడు చేసిన పని బంగ్లాదేశ్ క్రికెట్‌ను తీవ్రంగా దెబ్బకొట్టింది. ఇది అస్సలు ఆమోదయోగ్యనీయం కాదు"అని అష్రాఫుల్ హక్ పేర్కొన్నాడు.

# సంజూ సెంచరీ



### బోణీ కొట్టిన చెన్నై
### మలుపు తిప్పిన ఓవర్టన్

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. వరుసగా మూడు పరాజయాల తర్వాత తొలి విజయాన్ని అందుకుంది. శనివారం చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన సీఎస్‌కే 23 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. సంజూ శాంసన్ అజేయ శతకంతో.. జెమీ ఓవర్టన్(4/18) అద్భుత బౌలింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగులు చేసింది. సంజూ శాంసన్(56 బంతుల్లో 15 ఫోర్లు, 4 సిక్స్‌లతో 115 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. ఆయుష్ మాత్రే(36 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక్కడే ఒక వికెట్ తీయగా.. ఆయుష్ మాత్రే రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో189 పరుగులకు ఆలౌటైంది. ట్రిస్టన్ స్టబ్స్(38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 60) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. పాతుమ్ నిస్సంక(24 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41) దూకుడుగా ఆడాడు. సీఎస్‌కే బౌలర్లలో జేమీ ఓవర్టన్(4/18) నాలుగు వికెట్లు తీయగా.. అన్షుల్ కంబోజ్(3/35) మూడు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్, గుర్జప్‌నీత్ సింగ్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీసారు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఇది వరుసగా రెండో పరాజయం. 213 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ తమ ఇన్నింగ్స్‌ను మెరుగ్గానే ఆరంభించింది. అయితే జెమీఓవర్టన్ అద్భుత బౌలింగ్‌తో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. ఇన్‌ఫామ్ బ్యాటర్ సమీర్ రిజ్వీ(6), డేంజరస్ డేవిడ్ మిల్లర్, ఆకీబ్ నబీతో పాటు క్రీజులో సెట్ అయిన ట్రిస్టన్ స్టబ్స్‌ను ఓవర్టన్ తన వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ముఖ్యంగా స్టబ్స్-మిల్లర్ నెలకొల్పిన 45 పరుగుల భాగస్వామ్యానికి



తెరదించి మ్యాచ్‌ను తమవైపు తిప్పుకున్నాడు. ముఖ్యంగా డేవిడ్ మిల్లర్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన విధానం ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. ఓవైపు వరుసగా వికెట్లు కోల్పోయినా.. మరోవైపు స్టబ్స్ హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అతన్ని కూడా ఓవర్టనే ఔట్ చేసి చెన్నై విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.



# ఎంత కొట్టినా ఏం లాభం!

## ఎస్ఆర్‌హెచ్ పసలేని బౌలింగ్.. 219 కొట్టినా చిత్తుగా ఓడిన సన్‌రైజర్స్
## శ్రేయాస్ అయ్యర్ మెరుపులు.. హైదరాబాద్‌పై పంజాబ్ విన్

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు రెండో ఓటమి ఎదురైంది. బ్యాటర్లు మెరిసినా.. బౌలర్ల వైఫల్యం హైదరాబాద్ జట్టును ముంచింది. ముల్లన్‌పూర్‌లో ఆరెంజ్ ఆర్మీ నిర్దేశించిన 220 పరుగలు ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. పోటా పోటీగా బౌండరీలు బాదిన ప్రియాన్ష్ ఆర్య(57), ప్రభ్‌సిమ్రన్ సింగ్(51) లక్ష్యాన్ని కరిగించగా.. శివాంగ్ కుమార్(3-33) వరుస వికెట్లతో ఆశలు రేపాడు. కానీ, నేనున్నాగా అంటూ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన శ్రేయాస్ అయ్యర్(69 నాటౌట్) మరో ఓవర్ ఉండగానే పంజాబ్‌ను గెలిపించాడు. భారీ స్కోర్ కొట్టినా సరే పసలేని బౌలింగ్ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వరసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. ముల్లన్‌పూర్‌లో అభిషేక్ శర్మ(74 28 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసంతో పంజాబ్ కింగ్స్‌కు 220 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఆరెంజ్ ఆర్మీ.. పవర్ ప్లేలోనే దండిగా రన్స్ ఇచ్చుకుంది. ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్(51), ప్రియాన్ష్ ఆర్య(57)లు ప్రతి బంతికి ఫోర్, సిక్స్ అన్నట్టుగా చెలరేగడంతో హైదరాబాద్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. ఎట్టకేలకు ఈ ప్రమాదకరమైన ద్వయాన్ని శివాంగ్ కుమార్(2-17) విడదీశాడు. 16 బంతుల్లోనే అర్ధ శతకం బాదేసిన ప్రియాన్ష్‌ను బౌండరీ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. దాంతో.. 99 వద్ద పంజాబ్ తొలి వికెట్ పడింది. కాసేపటికే శివాంగ్ ఓవర్లోనే మిడాఫ్‌లో సిక్సర్‌తో అర్ధ శతకం సాధించిన ప్రభ్‌సిమ్రన్ బౌండరీ వద్ద క్లాసెన్ చేతికి దొరికాడు. దాంతో.. 117 వద్ద రెండో వికెట్ కోల్పోయింది పంజాబ్. డేంజరస్ కొన్నొల్లి(11)ని సైతం ఔట్ చేసిన శివాంగ్ మ్యాచ్‌ను హైదరాబాద్ వైపు తిప్పాడు. కానీ, హర్షల్ పటేల్ ఓవర్లో శ్రేయాస్ అయ్యర్(69 నాటౌట్) వరసగా 6, 4, 6తో పంజాబ్‌ను పోటీలోకి తెచ్చాడు. నేహాల్ వధేరా(14) .. ఇషాన్ మలింగను సైతం ఉతికేసిన అయ్యర్ ..4, 6తో సన్‌రైజర్స్ ఆశలపై నీళ్లు చల్లాడు. అర్ధ శతకంతో విరుచుకుపడిన అయ్యర్.. అభిషేక్ వేసిన 19వ ఓవర్లో బౌండరీతో పంజాబ్‌కు 6 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు.

### బౌలింగ్ వల్లే ఓడాం

చెత్త బౌలింగ్, స్లాగ్ ఓవర్లలో పేలవ బ్యాటింగ్ తమ పతనాన్ని శాసించాయని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ అన్నాడు. బౌలర్లు ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయకపోతే ఏం చేయలేమని తెలిపాడు. ప్రత్యర్థి బ్యాటర్లకు తగ్గట్లు బౌలింగ్ చేయడంలో విఫలమయ్యామని అంగీకరించాడు. 'మా స్కోరు పెద్దదే కానీ గెలవడానికి అది సరిపోలేదు. మేం ఆరంభించిన తీరును బట్టి 250 పరుగుల భారీ లక్ష్యం నమోదు చేయాల్సింది. కానీ అప్పుడప్పుడు ఇలా జరుగుతుంటుంది. మేం అనుకున్నన్ని పరుగులు చేయలేకపోయాం.

ఈవార్తలు
# ప్రజావాణి"

ఆదివారం 12-4-2026, జగిత్యాల

www.evarthalu.com

నేటి ఈవార్తలు

# మై లార్డ్..

"మై లార్డ్, యువర్ లార్డ్ షిప్ పదాలను వాడేయటం మానేయండి. అవి వినివిని విసుగు వస్తోంది. అలా సంబోధించడం మానేస్తే నా జీతంలో సగం ఇస్తా, న్యాయస్థానాలలో బ్రిటిష్ కాలం నాటి సంబోధనలను తొలగించి, మరింత సాధారణ, సమానత్వంతో కూడిన భాషను ఉపయోగించాలి.

– 2023లో ఓ కేసు విచారణ సందర్భంగా న్యాయవాదితో సుప్రీం కోర్టు జస్టిస్ పీఎస్ నరసింహ

# ఇదెక్కడి బానిసత్వం?

**అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారత్**

**సామాన్యుడి నుంచి పొలిటీషియన్ దాకా..**

**అంతా ప్రజాస్వామ్యానికి లోబడి ఉండాల్సిందే!**

**దాన్ని కాపాడే అత్యున్నత అధికారం కోర్టులది.**

**కానీ ఆ కోర్టుల్లో మాత్రం బానిసత్వపు జాడలు!?**

**ఓ "మై లార్డ్.." ఇదెక్కడి తత్వం..?**

**ఓ "నా ప్రభువా.." ఇది కాదా అన్యాయం..?**

**యువరానర్.. చెప్పాలి మీరే న్యాయం..!**



శ్రావణ్ కుమార్ బొమ్మకంటి
ఎడిటర్, 9581291919

శ్రావణ వాణి

భారత రాజ్యాంగం మనకు అందించిన అతిపెద్ద వరం సమానత్వం. కానీ, న్యాయం అందించే దేవాలయాలైన కోర్టుల్లో నేటికీ బ్రిటిష్ కాలం నాటి 'మై లార్డ్' (నా ప్రభువు) అన్న సంబోధనలు వినిపిస్తూనే ఉండటం విచారకరం. స్వతంత్ర భారతంలో సామాన్యుడికి, న్యాయమూర్తికి మధ్య ఉండాల్సింది గౌరవపూర్వకమైన సంబంధమే తప్ప, యజమాని-బానిస వంటి తారతమ్యం కాదు.

ప్రజాస్వామ్యంలో ప్రజలే సార్వభౌమాధికారులు. న్యాయమూర్తులు రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించే ప్రజా సేవకులు. ఒక వ్యక్తిని 'ప్రభువు' అని పిలవడం ద్వారా ఆ వ్యవస్థలో తెలియకుండానే ఒక రకమైన అణిచివేత ధోరణి, భయం చోటు చేసుకుంటాయి. సామాన్య పౌరుడు కోర్టు మెట్లు ఎక్కినప్పుడు తను న్యాయం కోరడానికి వచ్చానన్న ధీమా ఉండాలి తప్ప, ఎవరో మహాప్రభువు ముందు తలవంచి నిలబడ్డాననే సంకోచం ఉండకూడదు. ఈ పదాలను తొలగించినప్పుడే న్యాయవ్యవస్థ సామాన్యుడికి మరింత చేరువవుతుంది. గతంలో సుప్రీంకోర్టు స్వయంగా 'మై లార్డ్' అని పిలవడం తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. గౌరవప్రదంగా 'సర్' లేదా 'యువర్ హానర్' అని పిలిచినా సరిపోతుందని పేర్కొంది. అయినప్పటికీ, న్యాయవాదులు, కక్షిదారులు అలవాటులో భాగంగా లేదా అదో ఒక 'అనధికారిక' నిబంధనగా భావించి పాత పద్ధతినే అనుసరిస్తున్నారు. బ్రిటిష్ కాలంలో న్యాయమూర్తులను దైవసమానులుగా, ప్రభువులుగా భావించే సంస్కృతి నుంచి ఈ పదాలు పుట్టుకొచ్చాయి. ఇంగ్లండ్‌లో ప్రభువులను 'లార్డ్స్' అని పిలిచే ఆచారం ఉ ఒడటంతో, అక్కడ న్యాయమూర్తులకు కూడా అదే గౌరవం ఇచ్చేవారు. దానినే భారత్‌లో కూడా అమలు చేశారు. కానీ, స్వతంత్ర భారతంలో న్యాయమూర్తులు రాజ్యాంగబద్ధమైన సేవకులు మాత్రమే, ప్రభువులు కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులైనప్పుడు, ఒక అధికారిని 'మై లార్డ్' అని పిలవడం ఆత్మాభిమానానికి విరుద్ధమనే వాదన బలంగా వినిపిస్తోంది.

రాజ్యాంగం కల్పించిన సమానత్వ సూత్రానికి 'మై లార్డ్', 'యువర్ లార్డ్ షిప్' పదాలు విరుద్ధం. యువ న్యాయవాదులు తమ వాదనలను వినిపించేటప్పుడు ఇటువంటి బానిసత్వపు పదాల వల్ల ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉ ంది. న్యాయస్థానం అనేది న్యాయం జరిగే దేవాలయం, అక్కడ చట్టమే సుప్రీం తప్ప వ్యక్తులు కాదు. అనేక కామన్వెల్త్ దేశాలు ఇప్పటికే ఈ పదాలను తొలగించి, సరళమైన సంబోధనలను వాడుతున్నాయి. వలసవాదపు బేడీలను తెంచుకుని ముందుకు సాగుతున్న భారత్, తన న్యాయ వ్యవస్థలో కూడా అటువంటి మార్పులను ఆహ్వానించాలి. న్యాయమూర్తికి ఇచ్చే గౌరవం వారు ఇచ్చే తీర్పుల్లో ఉండాలి తప్ప, సంబోధించే పదాల్లో కాదు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని స్థాయిల కోర్టులలో (సుప్రీంకోర్టు నుండి జిల్లా కోర్టుల వరకు) 'మై లార్డ్', 'యువర్ లార్డ్‌షిప్' వంటి పదాల వినియోగాన్ని చట్టబద్ధంగా నిషేధించాలి. న్యాయవాదుల ప్రవర్తనా నియమావళిలో మార్పులు తీసుకురావాలి. భారతీయత ఉట్టిపడేలా మన భాషల్లో 'అయ్యా', 'న్యాయమూర్తి గారు' లేదా ఆంగ్లంలో 'సర్' వంటి సరళమైన, గౌరవప్రదమైన పదాలను వాడటం ప్రారంభించాలి. దుస్తుల దగ్గర నుండి సంబోధనల వరకు వలసవాద ప్రభావం నుండి న్యాయవ్యవస్థను విముక్తం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. 'మై లార్డ్' అన్న పదం చరిత్ర పుటలకే పరిమితం కావాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛ, సమానత్వం అన్న పదాలకు సంపూర్ణమైన అర్థం సిద్ధిస్తుంది. మన న్యాయస్థానాలు 'ప్రభువుల' నిలయాలు కాకూడదు, అవి 'న్యాయం' అందించే వేదికలుగా మాత్రమే వర్ధిల్లాలి. చట్టం శిక్షించడానికి మాత్రమే కాదు, సామాజిక మార్పును తీసుకురావడానికి కూడా ఉపయోగపడాలి. మై లార్డ్ అనే పదాన్ని తొలగించడం అనేది కేవలం ఒక పదాన్ని మార్చడం కాదు, అది భారత న్యాయ వ్యవస్థలో ప్రభువు-బానిస సంస్కృతి నుంచి రాజ్యాంగ సేవకుడు-పౌరుడు అనే ప్రజాస్వామ్య సంస్కృతికి మారడం.



## చరిత్రాత్మక సందర్భాలు

1. శివ సాగర్ తివారీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2014): ఈ కేసులో సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన స్పష్టత ఇచ్చింది. న్యాయమూర్తులను 'మై లార్డ్' లేదా 'యువర్ లార్డ్‌షిప్' అని పిలవడం తప్పనిసరి కాదు అని జస్టిస్ హెచ్‌ఎల్ దత్తు, జస్టిస్ ఎస్ఎ బోబ్డేలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

2. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా – నిబంధన 49 (2006): అడ్వకేట్స్ యాక్ట్ కింద బీసీఐ రూపొందించిన ఈ నిబంధన చట్టపరంగా చాలా ముఖ్యం. భారతదేశ సంప్రదాయాలకు అనుగుణంగా, న్యాయమూర్తులను గౌరవప్రదంగా 'యువర్ హానర్' లేదా 'గౌరవనీయ కోర్టు' అని సంబోధించాలని నిబంధన తీసుకొచ్చింది. 2019 పునరుద్ధరణ: 2019లో బీసీఐ మరోసారి ఈ నిబంధనను గుర్తు చేస్తూ, గౌరవప్రదమైన రీతిలో ఎలాగైనా పిలవవచ్చని పేర్కొంది.

3. రాజస్థాన్ హైకోర్టు చారిత్రక తీర్మానం (2019): దేశంలోనే మొట్టమొదటిసారిగా ఒక హైకోర్టు అధికారికంగా ఈ పదాలను నిషేధించింది. జూలై 14, 2019న రాజస్థాన్ హైకోర్టు ఫుల్ కోర్ట్ మీటింగ్ (అందరి న్యాయమూర్తుల సమావేశం) లో ఒక తీర్మానం చేశారు. రాజ్యాంగం కల్పించిన 'సమానత్వ సూత్రం' దృష్ట్యా, ఇకపై న్యాయమూర్తులను ఎవరూ 'మై లార్డ్' అని పిలవకూడదని నోటిఫికేషన్ విడుదల చేశారు.

4. జస్టిస్ కే చంద్రు (మద్రాస్ హైకోర్టు) నిర్ణయం: ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ కే చంద్రు (జై భీమ్ సినిమా స్ఫూర్తి) తన హయాంలో ఒక విప్లవాత్మక మార్పు చేశారు. తన కోర్టు గది వెలుపల 'నన్ను లార్డ్ అని పిలవకండి' అని బోర్డు పెట్టించారు. అంతేకాకుండా, కోర్టు ప్రారంభంలో ఇచ్చే 'మెస్ గన్' (కోర్టు అటెండెంట్ ఇచ్చే హెరాల్డ్) సంప్రదాయాన్ని కూడా ఆయన నిరాకరించారు.

5. ఒడిశా హైకోర్టు (2022): మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ మురళీధర్ నేతృత్వంలోని బెంచ్, న్యాయవాదులకు ఒక అభ్యర్థన జారీ చేసింది. న్యాయవ్యవస్థలో పారదర్శకత, సామాన్యులకు చేరువవడమే లక్ష్యంగా మై లార్డ్ వాడకాన్ని తగ్గించాలని కోరారు.


6. కేరళ, పంజాబ్ డ హర్యానా బార్ అసోసియేషన్లు: ఈ రెండు రాష్ట్రాల బార్ అసోసియేషన్లు ఇప్పటికే న్యాయమూర్తులను 'మై లార్డ్' అని పిలవకూడదని, సర్ లేదా యువర్ హానర్‌అని మాత్రమే సంబోధించాలని ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి.

## ఆయా దేశాల్లో ఇలా..

- అమెరికా: ఇక్కడ సంప్రదాయం చాలా స్పష్టంగా ఉంటుంది. న్యాయమూర్తులను సాధారణంగా యువర్ హానర్ అని సంబోధిస్తారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మాత్రం 'మిస్టర్/మేడం చీఫ్ జస్టిస్' అని పిలుస్తారు.
- బ్రిటన్: ఇక్కడే 'మై లార్డ్' అన్న పుట్టినప్పటికీ, ఇప్పుడు అక్కడ కూడా మార్పులు వచ్చాయి. హైకోర్టు, పై స్థాయి కోర్టుల్లో ఇప్పటికీ మై లార్డ్ లేదా మై లేడీ పదాలు వాడుకలో ఉన్నాయి.అయితే, దిగువ స్థాయి కోర్టులలో (మేజిస్ట్రేట్ కోర్టులు) న్యాయమూర్తులను 'సర్' లేదా 'మేడం' అని పిలవాలని 2022లో అధికారిక మార్గదర్శకాలు జారీ అయ్యాయి.
- ఆస్ట్రేలియా: ఇక్కడ 2007 నుండి కీలక మార్పులు వచ్చాయి. మేజిస్ట్రేట్ల నుండి హైకోర్టు న్యాయమూర్తుల వరకు అందరినీ 'యువర్ హానర్' అని పిలవడం సాధారణ పద్ధతి.
- కెనడా: ఇక్కడ చాలా ప్రావిన్సుల్లో (రాష్ట్రాల్లో) మై లార్డ్ వంటి పదాలను వాడటం మానేయాలని అధికారికంగా ఆదేశించారు. న్యాయమూర్తులను జస్టిస్ అని లేదా యువర్ హానర్ అని పిలవాలని సూచిస్తున్నారు.
- ఐరోపా దేశాలు: ఫ్రాన్స్ వంటి దేశాల్లో న్యాయమూర్తులను వారి వృత్తిపరమైన హోదాను బట్టి అని పిలుస్తారు తప్ప, ప్రభువులుగా సంబోధించే అలవాటును తొలగించారు.

## ఇలా మార్పు తేవచ్చు..

- న్యాయమూర్తుల నియామక పత్రాల్లో మార్పు: న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు లేదా వారి నియామక ప్రోటోకాల్‌లో 'మై లార్డ్' వంటి సంబోధనలు ఆశించకూడదని ఒక నిబంధనను చేర్చాలి. దీనివల్ల న్యాయమూర్తులే స్వయంగా న్యాయవాదులను నియంత్రించే అవకాశం ఉంటుంది.
- నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ శిక్షణ: కొత్తగా నియమితులయ్యే న్యాయమూర్తులకు ఇచ్చే శిక్షణలో, వలసవాద సంస్కృతిని వీడటం గురించి ప్రత్యేక సెషన్లు నిర్వహించాలి. న్యాయమూర్తులే చొరవ తీసుకుని నన్ను 'సర్' అని పిలవండి" అని చెబితే మార్పు వేగంగా వస్తుంది.
- లింగ వివక్ష లేని పదజాలం: మై లార్డ్‌అనేది పురుష కోణంలో ఉన్న పదం. మహిళా న్యాయమూర్తుల సంఖ్య పెరుగుతున్న తరుణంలో, మై లేడీ అని పిలవడం కూడా పాత పద్ధతే. దీనికి బదులుగా యువర్ హానర్ లేదా గౌరవనీయ కోర్టు వంటి లింగ వివక్ష లేని పదాలను చట్టబద్ధం చేయాలి.
- స్థానిక భాషా ప్రత్యామ్నాయాలు: భారత ప్రభుత్వం 'న్యాయ వ్యవస్థలో భారతీయత' గురించి మాట్లాడుతోంది. కాబట్టి, ఆయా రాష్ట్రాల అధికారిక భాషల్లో గౌరవప్రదమైన పదాలను (ఉదాహరణకు తెలుగులో 'గౌరవనీయ న్యాయమూర్తి గారు') వాడేలా చట్టపరమైన వెసులుబాటు కల్పించాలి.



రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

This newspaper is Owned and Published by **BOMMAKANTI SHRAVAN KUMAR** from H.No.4-36, Balwanthapoor, Mallial, Jagitial District, Telangana, 505452, Phone Number: 9440455811. Edited by **BOMMAKANTI SHRAVAN KUMAR** and Printed by M/s Kakatiya Printers at #2-24-96/9, Near Sri Krishna Pharma, Laxminarayana Nagar, Ida Uppal, Medchal Malkajgiri District, Telangana, 500039. Corporate Office: #1-5-431/20/4, GS Pride, Plot No.4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri District, Telangana, 500010. Landline: 040-35673004.